జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 293 విశాఖపట్నం | శుక్రవారం 08 జులై 2022 | 8 పేజీలు | వెల : 5.00



# ప్లస్ టూ కళాశాలలుగా పలు స్కూళ్లు..

## ప్రతి మండలంలో జూనియర్ కాలేజ్

అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని 292 ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ప్లస్ టు జూనియర్ కళాశాలలుగా మార్పు చేస్తూ, 328 కేజీబీవీ హైస్కూల్స్‌ను ప్లస్ టు బాలికల జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రతి మండలంలో బాలికల కోసం ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ దిశగా తాజాగా విద్యాశాఖ సర్క్యులర్ 31 విడుదల చేసింది. ఈ కళాశాలల్లో గ్రూపునకు 40 మంది చొప్పున ఎంపీసీ, బైపీసీ, సీఈసీలతో ఈ విద్యా సంవత్సరాన్ని నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే కొత్తగా ఏర్పాటైన జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు ప్రారంభించాలని, ల్యాబ్స్ అందుబాటులో లేని కళా శాలలు స్థానిక మోడల్ స్కూల్స్, కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలల్లోని ప్రయోగ శాలలు ఉపయోగించుకోవాలని సూచించారు.

**విద్యార్థినులకు చేరువగా కళాశాల విద్య: జాక్టో**

ప్రభుత్వ ఉత్తర్వులపై జాక్టో చైర్మన్ కేశవరపు జాలిరెడ్డి, సెక్రటరీ జనరల్ మల్లు శ్రీధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉత్తర్వుల ద్వారా రాష్ట్రంలోని పదో తరగతి పాసైన బడుగు, బలహీన, ప్రత్యేకంగా మహిళా విద్యార్థులకు కళాశాల విద్య చేరువవుతుందన్నారు. గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి గ్రేడ్ 1 ప్రధానోపా ధ్యాయులుగా, స్కూల్ అసిస్టెంట్లు గా పనిచేస్తున్న పీజీ అర్హత గల సీనియర్లకు పీజీటీలుగా త్వరలో పదోన్నతులు లభించనున్నాయని తెలిపారు.

**విప్లవాత్మక నిర్ణయం: ఎన్టీఏ**

ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రతి మండలంలో మహిళా జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం సంచలనమని, విప్లవాత్మక నిర్ణయమని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు అన్నారు.

# అండగా ఉంటాం

## ప్రకృతి వ్యవసాయమే మేలు..

## రైతులకు అండగా ఉంటాం: జగన్



వైఎస్సార్: ప్రకృతి వ్యవసాయమే ఈరోజుల్లో శ్రేయస్కరమని.. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం అన్ని విధాల రైతులకు ప్రోత్సాహం అందిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జిల్లా పర్యటనలో భాగంగా.. గురువారం మధ్యాహ్నం పులివెందులలో ఏపీకార్ల్ వద్ద న్యూటెక్ బయోసైన్సెస్‌కు శంకుస్థాపన చేసి ఆయన ప్రసంగించారు.'రసాయనాలతో కూడిన ఆహారం వల్ల ఎన్నో రకాల క్యాన్సర్లు వస్తున్నాయి. ఆహార ఉత్పత్తుల్లో రసాయనాలను తగ్గించాలి. ప్రకృతి వ్యవసాయమే ఈ రోజుల్లో అన్నివిధాలా శ్రేయస్కరం. ఏపీలో ఆరు లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామాలపై మరింత దృష్టిసారించాలి. గ్రామస్థాయి నుంచి శిక్షణ అవసరం. ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంచాలి. ఆర్బీకేల ద్వారా అవసరమైన శిక్షణ అందిస్తున్నాం.ప్రకృతి వ్యవసాయంపై అంతర్జాతీయ సంస్థలతో మన ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. రైతుల పెట్టుబడి వ్యయాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తరపున పలు చర్యలు చేపడుతున్నాం. విత్తు నుంచి విక్రయం వరకూ ఆర్బీకేలు అండగా నిలుస్తున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు పథకాలు అమలు చేస్తున్నాం" అని సీఎం జగన్ తెలియజేశారు.



## విషమంగా లాలూ ఆరోగ్యం..

న్యూఢిల్లీ: బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. దీంతో ఆయనను బుధవారం రాత్రి ఎయిర్ అంబులెన్స్‌లో ఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించారు. పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తన నివాసంలో మెట్లపై నుంచి పడిపోవడంతో కుడి భుజం ఫ్రాక్చరైంది. ఈనేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆయనను పట్నాలోని పరాస్ దవాఖానకు తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఢిల్లీకి తీసుకెళ్లారు. **(మిగతా 2లో..)**

# యూకే ప్రధాని రాజీనామా

లండన్ : బ్రిటిష్ ప్రధాన మంత్రి బోరిస్ జాన్సన్ గురువారం తన పదవికి రాజీనామా చేశారు. తదుపరి ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ప్రధానిగా ఆయన కొనసాగుతారు. దీని కోసం ఆయన నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. అక్టోబరునాటికి నూతన ప్రధాన మంత్రి ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు ఆ దేశ మీడియా చెప్తోంది. బోరిస్ జాన్సన్ దాదాపు మూడేళ్ళపాటు ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. తాను ప్రపంచంలో అత్యుత్తమ పదవిని వదులుకుంటున్నట్లు బోరిస్ చెప్పారు. ప్రధాన మంత్రిగా తన వైఫల్యాల పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కన్జర్వేటివ్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం తీవ్ర రాజకీయ సంక్షోభంలో చిక్కుకోవడంతో ఆయన తన పదవికి రాజీనామా సమర్పించారు. అనంతరం ఆయన జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. నూతన ప్రధాని నియమితుడయ్యే వరకు తాను పదవిలో కొనసాగుతానని చెప్పారు. తన వైఫల్యాలకు విచారం వ్యక్తం చేస్తూ, తన విజయాల పట్ల తాను గర్వపడుతున్నానని తెలిపారు. ఆయనకు అత్యంత సన్నిహితుడైన ట్రజరీ చీఫ్ నధిమ్ జహవి సలహా మేరకు ఆయన రాజీనామా చేసినట్లు బ్రిటిష్ మీడియా వెల్లడించింది. జాతిని ఉద్దేశించి బోరిస్ మాట్లాడుతూ, "కన్జర్వేటివ్ పార్టీ ఎంపీలు, మంత్రివర్గ సహచరుల పిలుపును శిరసావహిస్తూ నేను ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నాను" అని చెప్పారు. **(మిగతా 2లో..)**



# 45 మందితో కొలువుదీరనున్న మహారాష్ట్ర మంత్రివర్గం!

ముంబై : మహారాష్ట్ర నూతన మంత్రివర్గం 45 మందితో కొలువుదీరనున్నట్లు తెలుస్తోంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ షిండే ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి వర్గ కూర్పుకు తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే మొత్తం 45 మందితో కొలువుదీరే మంత్రివర్గంలో బీజేపీ నుంచి 25 మంది మినిస్టర్లుగా ప్రమాణం చేసే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన మరో 13 మంది



కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశ ఉంది. ఈ 45 మందిలో చాలా మంది కొత్తవారే ఉంటారని వార్తలు వస్తున్నాయి. శివసేనకు చెందిన ఎమ్మెల్యే ఏక్‌నాథ్ షిండే.. బీజేపీ నాయకత్వంతో జతకట్టి ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వాన్ని పడగొట్టి.. అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో బీజేపీ, శివసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. ఆ రాష్ట్ర సీఎంగా ఏక్ నాథ్ షిండే, డిప్యూటీ సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం చేశారు.

# అంబేద్కర్ బొమ్మ ఉంటే తిరుమల వెళ్ళకూడదా?

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానించిన టీటీడీ

## ఛలో తిరుమల తిరుపతి దేవస్థానం ముట్టడి





తిరుపతి 7 జూలై ప్రజా పాలన ప్రతినిధి తిరుపతి జిల్లా అంబేద్కర్ టీవీ ఛానల్ డైరెక్టర్ డాక్టర్ పరమశివన్ ఇన్నోవా కార్ తిరుమలకు వెళ్తుండగా సప్తగిరి చెక్ పోస్ట్ తిరుమల సెక్యూరిటీ సిబ్బంది కారుపై ఉన్న మాస్టర్ కి టీవీ ఛానల్ లోగో పై అంబేద్కర్ బొమ్మ ఉండకూడదని దగ్గర ఉండి అంబేద్కర్ బొమ్మని తుడిపించి తరువాత తిరుమలకు పంపడం జరిగింది. అంబేద్కర్ లోగో లో అంబేద్కర్ బైబిల్ పట్టుకుని ఉన్నాడని అందుకే అంబేద్కర్ బొమ్మ తొలగించాలని వారు డ్రైవర్ చేతనే అంబేద్కర్ బొమ్మను తుడిపించిన తర్వాత కారును అనుమతిచ్చారు.అంబేద్కర్ బొమ్మ ఉంటే తిరుమల కు అనుమతించరా? దళితుడు అంటే మరి ఇంత చిన్న చూపా? రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కి మనము ఇచ్చే గౌరవం ఇదేనా? టిటిడి యాజమాన్యం దీనికి సమాధానం చెప్పాలని లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అంబేద్కర్ టీవీ ఛానల్ డైరెక్టర్ డాక్టర్ పరమశివన్ పేర్కొన్నారు. చలో తిరుమల తిరుపతి దేవస్థానం ముట్టడి!బహుజనులా రా! రండి ...కదలి రండి వేలాది మంది గా, మీకు ఉన్నటువంటి కార్ ల మీద అంబేద్కర్ ఫొటో ను, టీవీ ఛానెల్ లోగోను ముద్రించుకుని ఛలో తిరుమల తిరుపతి దేవస్థానం ముట్టడి కార్యక్రమం ను జయ ప్రధం చేయండి.. !ఇప్పుడు కాక పోతే ఇంకెప్పుడు! మనం కాక పోతే మరెవ్వరు! ఇంకెన్నాళ్ళు ఈ అవమానాలు అణిచి వేతలు కదలి రండి! జయ ప్రదం చేయండి ఛలో తిరుమల తిరుపతి దేవస్థానం ముట్టడి కార్యక్రమాన్ని బహుజనులందరూ ముక్తకంఠంతో ఖండించి చలో తిరుమల తిరుపతి దేవస్థానం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయమని బహుజనుల ఆత్మ గౌరవ పోరాట సమితి పిలుపునిచ్చింది



# మా అభివృద్ధి ఆడంబరం కాదు..

# సాధికారకతే..



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

వారణాసి,ప్రజాపాలన ప్రతినిధి: బీజేపీ హయాంలో అభివృద్ధి అనేది కేవలం ఆడంబరం మాత్రమే కాదని.. చేతల్లోనూ ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఉత్తరప్రదేశ్ వారణాసిలో మహా వంటశాలను గురువారం ప్రధాని మోదీ ప్రారంభించారు. లక్ష మందికి వంట చేయగల సామర్థం ఉన్న మెగా కిచెన్‌ను.. వారణాసిలోని ఎల్టీ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మా దృష్టిలో అభివృద్ధి అంటే.. పేదలు, అణగారిన, వెనుకబడిన, గిరిజన, తల్లులు మరియు సోదరీమణుల సాధికారత అని ప్రధాని మోదీ ప్రకటించారు. అర్హులైన వాళ్లకు పక్కా ఇళ్లు, ప్రతీ ఇంటికి మంచి నీటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని తెలిపారు. అక్షయ పాత్ర సంస్థ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారీ సంఖ్యలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఈ సంస్థ ఈ యంత్ర సహిత వంటశాల ద్వారా 150 పాఠశాలలకు భోజనం సరఫరా చేస్తారు. ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇలాంటి భారీ సామర్థ్యం ఉన్న కిచెన్ లతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. సొంత నియోజకవర్గం వారణాసిలో ప్రజల మధ్య ఉండడం తనకెప్పుడూ సంతోషం కలిగిస్తుందని తెలిపారు.

## విషమంగా లాలూ ఆరోగ్యం

(మొదటిపేజీ తరువాయి)

లాలూ గతకొంతకాలంగా కిడ్నీ, హృదయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. కాగా, ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, కిడ్నీ, హృదయ సంబంధిత సమస్యలు ఉన్నాయని లాలూ కుమారుడు తేజస్వీ యాదవ్ చెప్పారు. ఢిల్లీలోని వైద్యులు గతంలో ఆయనకు చికిత్స చేశారని, మరీ అవసరమైతే చికిత్స కోసం సింగపూర్ తరలిస్తామని వెల్లడించారు.

## యూకే ప్రధాని రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

బోరిస్ తర్వాత భారత సంతతికి చెందిన రుషి సునక్ ప్రధాన మంత్రి పదవిని చేపట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అవినీతి ఆరోపణల్లో చిక్కుకున్న బోరిస్ ప్రభుత్వం నుంచి జూలై 5న ఆర్థిక మంత్రి రుషి సూనక్, ఆర్థిక శాఖ కార్యదర్శి సాజిద్ జావిద్ రాజీనామా చేశారు. దీంతో సహచరుల అవసరం అత్యధికంగా ఉన్న బోరిస్ ప్రభుత్వం బలహీనపడింది. మరోవైపు ఆయన నేతృత్వంలోని బృందంలో దాదాపు 50 మంది రాజీనామాలు సమర్పించడం ఆయనకు శరాఘాతంలా తగిలింది. అంతేకాకుండా ఆయన నిజాయితీపై చాలా కాలం నుంచి విపరీతమైన ప్రశ్నలు తలెత్తాయి. టోరీ లీడర్‌షిప్ (కన్జర్వేటివ్ పార్టీ నాయకత్వం) ఎంపిక కోసం టైమ్‌టేబుల్‌ను వచ్చే వారం ప్రకటించనున్నట్లు బోరిస్ తెలిపారు. రక్షణ మంత్రి బెన్ వాలేస్, ఆర్థిక మంత్రి పదవికి రాజీనామా చేసిన రుషి సూనక్ తదుపరి ప్రధాన మంత్రి పదవికి జరిగే పోటీలో ముందు వరుసలో ఉన్నట్లు కన్జర్వేటివ్ పార్టీ సభ్యులు నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. బోరిస్ రాజీనామాపై భారత ప్రభుత్వం స్పందిస్తూ, ఇది ఆ దేశ అంతర్గత వ్యవహారమని పేర్కొంది.

## ఉపాధ్యాయ సంఘాలు, మంత్రి బొత్స మధ్య ఆసక్తికర చర్చ



విజయవాడ: మంత్రి బొత్స సత్యనారాయణతో ఉపాధ్యాయ సంఘాలు గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు, మంత్రి బొత్సకు మధ్య ఆసక్తి చర్చ జరిగింది. తనకు తెలియకుండా జీఓలు ఇస్తున్నారని మంత్రి తెలుసుకున్నారు. ఇలా ఇవ్వడంపై అధికారులపై బొత్స అసహనం వ్యక్తం చేశారు. జీఓ 117పై అభ్యంతరాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చాక సమ్మె నోటీసు ఎందుకుచ్చారని అని ఉపాధ్యాయ సంఘాలను మంత్రి ప్రశ్నించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు మీటింగ్ రాకపోవడంపైనా అసహనం తెలిపారు. మంత్రి హామీ ఇచ్చిన తర్వాత కూడా నాలుగో తేదీ అర్ధరాత్రి 3,4,5 తరగతుల విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ నిర్ణయం వచ్చిందని ఉపాధ్యాయ సంఘాలు బొత్స దృష్టికి తీసుకెళ్లాయి. కాగా... సమావేశానికి విద్యాశాఖ కీలక అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో ఈరోజు సాయంత్రంలోగా జీఓలో అభ్యంతరాలు పరిశీలించి మరో జీఓ ఇచ్చే అంశం పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఇకపై 137 మంది విద్యార్థులు కన్నా తక్కువ ఉన్న పాఠశాలలో హెడ్మాస్టర్ పోస్టు ఉండదని మంత్రి బొత్స సత్యనారాయణ తేల్చిచెప్పారు.

## రాష్ట్ర స్థాయి ప్లీనరీని పండుగ వాతావరణంలో నిర్వహించుకుందాం: పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే మల్లాది విష్ణు పిలుపు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర స్థాయి ప్లీనరీతో సెంట్రల్ నియోజకవర్గంలో పండుగ వాతావరణం వచ్చిందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఈ నెల 8, 9 తేదీలలో గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద రాష్ట్ర స్థాయి ప్లీనరీ జరగనున్న నేపథ్యంలో నియోజకవర్గ సన్నాహక సమావేశం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనము నందు ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి రవిచంద్రారెడ్డి, ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి సహా వైసీపీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గస్థాయి ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఐదేళ్ల తర్వాత నిర్వహిస్తున్న ప్లీనరీ కావడంతో.. పార్టీ శ్రేణులలో నూతన ఉత్తేజం నిండుకుందని మల్లాది విష్ణు తెలిపారు. ముఖ్యంగా ప్రతి కార్యకర్త పేరున స్వయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆహ్వాన లేఖ రాయడం గొప్ప విషయమన్నారు. కనుక ప్రతిఒక్కరూ ప్లీనరీ నిర్వహణలో భాగస్వామ్యులై పనిచేయాలని కోరారు. ఇప్పటికే నియోజకవర్గ, జిల్లా స్దాయి ప్లీనరీలను కార్యకర్తల ఉత్సాహాల మధ్య విజయవంతంగా నిర్వహించుకున్నామని తెలియజేశారు. ఇదే ఉత్సాహాన్ని రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశాలలోనూ చూపాలన్నారు. లక్షల సంఖ్యలో అభిమానులు హాజరవుతున్న సమావేశాన్ని జయప్రదం చేయడంలోనే పార్టీ శ్రేణుల క్రమశిక్షణ అందరికీ తెలుస్తుందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. రవిచంద్రారెడ్డి మాట్లాడుతూలి గత మూడేళ్లలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి తనను ఎంతగానో ఆకర్షించిందని తెలిపారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధ ఆకట్టుకుందన్నారు. జగనన్న వేసిన రహదారులపై భారీగా తరలివెళ్లి ప్లీనరీ వేదికగా ముఖ్యమంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలుపుదామని పిలుపునిచ్చారు. లిచిల్లపల్లి మోహనరావు మాట్లాడుతూలి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహిస్తున్న తొలి ప్లీనరీ కావడంతో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. ఐదేళ్ల తర్వాత జరుగుతున్న పండుగ కాబట్టి ప్రతి ఒక్కరూ గర్వపడేలా రీతిలో నిర్వహించుకుందామన్నారు. కార్యకర్తలకు వసతి, భోజనం, రవాణా వంటి అన్ని సౌకర్యాలకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, బాలి గోవింద్, ఎండి షాహినా సుల్తానా, కొండాయిగుంట మల్లీశ్వరి, అలంపూర్ విజయలక్ష్మి, మోదుగుల తిరుపతమ్మ, యరగొర్ల తిరుపతమ్మ, పెనుమత్స శిరీష సత్యం, కుక్కల అనిత, ఉమ్మడి రమాదేవి వెంకట్రావు, ఉద్ధంటి సునీత, జానా రెడ్డి, కొంగితల లక్ష్మీపతి, కో ఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, నాయకులు ఆత్మకూరి సుబ్బారావు, అంగిరేకుల నాగేశ్వరరావు గొల్లభామ, అలంపూర్ విజయ్, ఇసరపు రాజారమేష్, బంకా భాస్కర్, యరగొర్ల శ్రీరాములు, శ్యామ్, కనపర్తి కొండా, పాల్గొన్నారు.

## జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి: జెసి



మచిలీపట్నం కలెక్టరేట్ : 07 జులై ప్రజాపాలన :రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె.నివాస్, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా. వినోద్ కుమార్ గురువారం సెక్రటేరియట్ నుండి విసినిర్వహించి సీజనల్ వ్యాధుల నివారణ, వాక్సినేషన్, అనీమియా మానటరింగ్,డిఎస్సి ద్వారా వైద్యులు, సిబ్బంది నియమకం అంశాల పై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.జిల్లా జాయింట్ కలెక్టరు, ఇన్చార్జి కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల కలెక్టరేట్‌నుండి విసిలో పాల్గొన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ప్రగతి అంశాలపై జాయింట్ కలెక్టర్ విసిలో ఉన్నతాధికారులకు వివరించారు.కోవి వాక్సినేషన్ సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలో 12-14 సంవత్సరముల మధ్య వయస్సు పిల్లలకు 48,793 మంది లక్ష్యం కాగా మొదటి డోస్101.73 శాతం, 2వ డోస్ 99.98 శాతం వాక్సినేషన్ నిర్వహించినట్లు తెలిపారు.60 ప్లస్ ప్రికాషన్ డోస్ సంబందించి 2,17,603 మందికిగాను 1,76,011 మందికి వాక్సినేషన్ గావించి 81 శాతం లక్ష్య సాధన జరిగినట్లు తెలిపారు.వైద్యులు వైద్య సిబ్బంది ఖాళీల భర్తీకి సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్‌ఇచ్చినట్లు జెసి తెలిపారు.అనంతరం జెసి వైద్యాధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు,పి. హెచ్ సిలలో డాక్టర్లు, సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నూరుశాతం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. డిఎంఅండ్ హెచ్.వో డా. జి. గీతాబాయి, డిసిహెచ్ఎస్. డా. ఇందిరాదేవి, డిఐవో డా. సెర్మిష్టా విసిలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల సమ్మె తాత్కాలికంగా వాయిదా

అమరావతి: జీఓ 117కు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాలు జూలై 8న నిర్వహించాలనుకున్న సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశాయి. ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మంత్రి బొత్స సత్యనారాయణ చర్చలు జరిపారు. ఆయన హామీతో ఫ్యాప్టో తాత్కాలికంగా ఆందోళనను విరమించింది. బదిలీలకు సంబంధించి విధివిధానాలపై కూడా బొత్స వారితో చర్చించారు. మంత్రి హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఫ్యాప్టో పేర్కొంది. జీఓలో సవరణలు చేయకపోతే భవిష్యత్‌లో పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేసింది.జీఓ 117 అమలైతే ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య తగ్గిపోతుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొంటున్నాయి. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిలో అంతకు మునుపు 1 : 20 ఉన్నదాన్ని 1: 30 గా మార్చడం వలన భారీ స్థాయిలో ఉపాధ్యాయ నియామకాలు తగ్గిపోయి, ఉన్నవారిపై పని భారం పడతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాకు ఏడు స్థానాలపై గురి

జనసేన

ఏలూరు,ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో పవన్ కల్యాణ్ దూకుడు పెంచనున్నారు?ఇప్పటివరకు అప్పుడప్పుడు మాత్రమే పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పోరాటం చేసిన పవన్?ఇకపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టి రాజకీయం చేయనున్నారు. ఇప్పటికే పార్టీ బలోపేతంపై పవన్ దూకుడు పెంచారు..పొత్తుల సంగతి ఎన్నికల ముందు చూసుకుందామని తేల్చి చెప్పేసిన పవన్?ఇప్పుడు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఫోకస్ పెట్టారు.అలాగే పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాలపై ఇంకా ఎక్కువ పెట్టి పనిచేసేలా జనసేన నేతలకు దిశానిరేశం చేశారు..దీంతో పార్టీ బలంగా ఉన్న స్థానాలని వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో పవన్ పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ స్ట్రాంగ్ గా ఉన్న ఉమ్మడి తూర్పు గోదావరిపై పవన్ ఎక్కువ ఫోకస్ పెట్టారు. గత ఎన్నికల్లో జిల్లాలో జనసేనకు ఓట్లు బాగానే పడ్డాయి?దాదాపు ఒక్కో నియోజకవర్గంలో 25 వేల పైనే ఓట్లు పడ్డాయి. ఏదో నాలుగైదు స్థానాలు మినహా మిగిలిన చోట్ల 25 వేల పైనే ఓట్లు వచ్చాయి.ఇక అలాంటి స్థానాలనే జనసేన టార్గెట్ పెట్టుకుని, ఆ స్థానాల్లో గెలవాలని చూస్తుంది. రాజోలు సీటు ఎలాగో గత ఎన్నికల్లో జనసేన ఖాతాలో పడింది..కానీ అక్కడ గెలిచిన రాపాక వరప్రసాద్?తర్వాత వైసీపీలోకి వెళ్లారు. అయినా సరే రాజోలులో జనసేన బలం తగ్గలేదు..నెక్స్ట్ ఈ సీటు ఎలాగైనా కైవసం చేసుకోవాలని జనసేన చూస్తుంది. అలాగే అమలాపురం, ముమ్మిడివరం, పి.గన్నవరం, ప్రత్తిపాడు, కాకినాడ సిటీ, రూరల్, పిఠాపురం లాంటి స్థానాల్లో జనసేనకు ఓట్లు బాగా పడ్డాయి. ముఖ్యంగా అమలాపురం, ముమ్మిడివరం సీట్లలో జనసేనకు బాగా పట్టు ఉంది. ఇక రెండు సీట్లని సైతం కైవసం చేసుకోవాలని పవన్ చూస్తున్నారు. అటు కాకినాడలో కనీసం ఏదొక సీటుని దక్కించుకోవాలని అనుకుంటున్నారు. అయితే టీడీపీతో పొత్తు ఉంటే కనీసం..జిల్లాలో 7-8 సీట్లు తీసుకుని గెలవాలని పవన్ భావిస్తున్నారు. మరి చూడాలి తూర్పులో జనసేన సత్తా చాటుతుందో లేదో.

## వలంటీర్ల వ్యవస్థకు ఎసరు..?



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: :ప్రజలలో వ్యతిరేకత వైసీపీపై కాదు.. వైసీపీ ఎమ్మెల్యేల పై కాదు వ్యతిరేకత అంతా వాలంటీర్లపైనే.. ఇదీ వైసీపీ నేతలు ఇప్పుడు ముక్తకంఠంతో చెబుతున్న మాట. మనం నియమించిన వాళ్లు వాలంటీర్లు ఇప్పుడు వారి వల్లే మనకు ఇబ్బంది ఎదురౌతోందను కుంటే వాళ్లని తొలగించేద్దాం అదెంత సేపు అన్నదే ఇప్పుడు వైసీపీ నేతలు చెబుతున్న మాట. పార్టీ ప్లీనరీలకు ముందు నిర్వహించిన జిల్లాల ప్లీనరీలలో నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ ఇదే విషయం చెప్పారు.పార్టీ బలోపేతం, పార్టీ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఇలా వేటి గురించీ జిల్లా ప్లీనరీలలో చర్చించలేదు. అందరూ వాలంటీర్లను ఆడిపోసు కోవడానికే పరిమితమయ్యారు. తానేటి వనిత, దాడిశెట్టి రాజా, అంబటి రాంబాబు ఇలా మంత్రులందరిదీ దాదాపు ఒకటే మాట.. వాలంటీర్ల వల్ల మనం ప్రజలలో చులకన అవుతున్నాం. వారిని తొలగించేద్దాం అనే. ఎమ్మెల్యేలు, నాయకులూ కూడా వారికి వంత పాడారు. అదే సమయంలో వాలంటీర్లు అందరూ వైసీపీవారే అని కూడా అంటున్నారు. ఇదేం తిరకాసో అర్థం కాక రాజకీయ పండితులు సైతం తలలు పట్టుకుంటున్నారు. ఇంతకీ అసలు విషయమేమి టంటే... పథకాల లబ్ధిదారుల ఎంపిక నుంచి ప్రతి విషయాన్నీ వాలంటీర్లకు అప్పగించిన జగన్ నియోజకవర్గాలలో, గ్రామాలలో, వార్డులలో వారిదే పెత్తనంగా మార్చేశారు. దీంతో ఎమ్మెల్యేలు, ఆఖరికి మంత్రులు కూడా వారి వారి ఇలాకాలలో డమ్మీలుగా మారిపోయారు.ప్రజలకు దూరమయ్యారు. ఏ పనీ చేయలేక నిస్సహాయులుగా మిగిలిపోయారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వారిలో ఆందోళన, అలజడి ఆరంభమైంది. తమ వారి వద్ద తమ పలుకుబడి చూపించుకోవాలంటే నెపం వాలంటీర్లపై నెట్టేయడమే మార్గమని భావిస్తున్నారు. వాలంటీర్లు వారికి ఇచ్చిన అవకాశాలను దుర్వినియోగం చేసుకుని వ్యవస్థలో జొరబడి అస్తవ్యస్తం చేసేశారని నిందిస్తున్నారు. వారిని తొలగించేద్దామనీ, ఆ తరువాత మనదే రాజ్యమని కింది స్థాయి క్యాడర్ కు నచ్చ చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు.ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉంటారన్న ఉద్దేశంతో జగన్ ఏర్పాటు చేసిన వాలంటీర్ల వ్యవస్థ ప్రజా ప్రతినిధులను డమ్మీలను చేసేలా మారిపోయిందన్న అసంతృప్తి వైసీపీ ఎమ్మెల్యేలలో చాల కాలంగా ఉంది. ఇంత కాలం లోపల్లోపల దాచుకున్న ఈ అసంతృప్తినీ, ఆగ్రహాన్నీ జిల్లా ప్లీనరీలలో ఒక్క సారిగా వెల్లగక్కేశారు. అసలే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తరువాత పార్టీలో అసంతృప్తులతోనే సమస్యలు ఎదుర్కొంటున్న పార్టీ అగ్ర నేతలకు ఇప్పుడు వాలంటీర్లపై ప్రజా ప్రతినిధుల ఆగ్రహం కొత్త తలనొప్పులను తీసుకువస్తోంది. వెరసి ఇది వాలంటీర్ల ఉద్యోగాలకు ఎసరు తీసుకువచ్చే వరకూ వెళ్లింది. ఇప్పటికే రెగ్యులరైజేషన్ విషయంలో అసంతృప్తితో ఉన్న వాలంటీర్లు ఇప్పుడు తొలగింపు అంటూ పార్టీ కొత్త పల్లవి ఎత్తుకోవడంతో రగిలిపోతు న్నారు. మొత్తం మీద ప్రతి నియోజకవర్గం లోనూ ప్రతి కుటుంబం వైసీపీ వైపే ఉండేందుకు జగన్ వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన వాలంటీర్ల వ్యవస్థ ఇప్పుడు మొదటికే మోసం అన్నట్లుగా తయారైంది. ఇటు పార్టీ క్యాడర్ లోనూ.. అటు ప్రజలలోనూ వాలంటీర్లపై ఆగ్రహం పెల్లుబుకుతుండటం.. ఆ వ్యవస్థ వల్లే పార్టీ కేడర్ కు ప్రజలకు మధ్య సంబంధాలు తెగిపోవడం.. ఇప్పుడు వారిని తొలగిస్తే మిగిలిన స్వల్ప వ్యవధిలో మళ్లీ నియోజకవర్గాల వారీగా, వార్డుల వారీగా, గ్రామాల వారీగా పథకాల లబ్ధిదారుల వద్దకు నేరుగా ప్రజా ప్రతినిధులను పంపి పథకాల ప్రచారంతో ఊదరగొట్టే సమయం లేకపోవడంతో వైసీపీలో ఆందోళన పెరుగుతోంది. ఏం చేయాలో తెలియక సభల్లో, సమావేశాల్లో వాలంటీర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారిని తొలగించేద్దామంటూ కేడర్ కు చెబుతూ పరిస్థితి మరింత దిగజారకుండా జాగ్రత్త పడుతున్నారు.

## అమర్ రాజా సంస్థకు ఫోర్బ్స్ జాబితా




తిరుపతి, జూలై 7, :అమరరాజా బ్యాటరీస్ కంపెనీ ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకుంది. ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన బెస్ట్ ఎంప్లాయిర్స్ జాబితాలో ఫోర్బ్స్ కంపెనీకి చోటు లభించింది. అమరరాజా బ్యాటరీస్ గుంటూరు ఎంపీ, తెలుగుదేశం నాయకుడు గల్లా జయదేవ్ కుటుంబానికి చెందిన కంపెనీ అన్న సంగతి విదితమే. ఫోర్బ్స్ విడుదల చేసిన టాప్ 500 బెస్ట్ ఎంప్లాయిర్స్ జాబితాలో తమ సంస్థ నిలిచిన విషయాన్ని అమరరాజా గ్రూప్ వెల్లడించింది.ఈ మేరకు చేసిన ట్వీట్ లో తమ సంస్థకు ప్రతిష్టాత్మక ఫోర్బ్స్ బెస్ట్ ఎంప్లాయర్ జాబితాలో స్థానం లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. ప్రజల విశ్వాసం, నమ్మకం చూరగొన్నందు వల్లే తమ సంస్థకీ గుర్తింపు వచ్చిందని పేర్కొంది.ఫోర్బ్స్ సంస్థ జాబితాలో స్థానం పొందడం తమ సంస్థకు దక్కిన గౌరవంగా అభివర్ణించిన అమరరాజా గ్రూప్ ఈ స్ఫూర్తితో మరింత ఉత్తమంగా ముందుకు సాగుతామని ట్వీట్ లో పేర్కొంది. త్వరలో లడఖ్ లో దేశంలోనే తొలి గ్రీన్ హైడ్రోజన్ ఫ్యూయలింగ్ స్టేషన్ ను నెలకొల్పబోతున్నట్లు అమరరాజా గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఆ ట్వీట్లో తెలిపారు.

## సౌమ్యుడు సహృదయుడు పులవర్తి నారాయణమూర్తి మరణం కోనసీమ ప్రజలకు తీరని లోటు..

### రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు.



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి): కోనసీమ జిల్లాలో సీనియర్ నాయకుడుగా రెండు దఫాలు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడిగా విశేష సేవలందించిన మాజీ శాసనసభ్యులు పులవర్తి నారాయణమూర్తి గారి అకాల మరణం దిగ్భ్రాంతికరం. నారాయణ మూర్తి గారు శాసనసభ్యుడిగా ,సీనియర్ నాయకుడిగా కోనసీమకు చేసిన సేవలు ఎనలేనివి. ఆయన మృతికి కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది. రావులపాలెం టిడిపి పార్టీ కార్యాలయంలో పులవర్తి నారాయణమూర్తి మృతికి సంతాపంగా తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం సత్యానందరావు, ఆకుల రామకృష్ణ తదితరులు గన్నవరం పులపర్తి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభిరామారావు, చిలువూరి సతీష్ రాజు,కేతా శ్రీను, చిన్నారావు, కంఠంశెట్టి శ్రీనివాస్, కాసా సాగర్,చోడపనీడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల పాఠశాలలలో యు టి ఎఫ్ సభ్యత్వ నమోదు కాంపెయిన్ కార్యక్రమం ప్రారంభం



గోకవరం జూలై 7 ప్రజా పాలన ప్రతినిధి :తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లోని బుధవారం నాడు కామరాజుపేట మల్లవరం కొత్తపెల్లి స్కూల్ కాంప్లెక్స్ గల పరిధిలోని పాఠశాలలలో మరియు జడ్పీ హైస్కూల్ మల్లవరం డి వి పి ఆర్ ఎయిడెడ్ పాఠశాలలలో యు టి ఎఫ్ సభ్యత్వ కాంపెయిన్ చేయడం జరిగింది.కోవిడ్ వల్ల రెండు సంవత్సరాల తర్వాత నేరుగా పాఠశాలలకు వెళ్ళి కాంపెయిన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పిఎస్ నెల్సన్, కె నాగభూషణం,బి అప్పారావు, వి సూర్యప్రకాశ రావు,బి మహేశ్వర రావు,డి సత్యనారాయణ మరియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాస్, ఎస్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ మేనేజర్ గౌరవ మోహనరావు బదిలీ



గోకవరం జులై 7 ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప యర్రంపాలెం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ గవర మోహనరావు బదిలీ మీద వెళ్తున్నారు. మేనేజర్ కి గ్రామ ప్రజకు గ్రామ రైతుకు, పెద్దలకు మహిళలు, విద్యార్థులకు, సకాలంలో చేసిన సేవలకు కావున గ్రామ సర్పంచ్ బాధంపూడి హరిత ప్రకాష్ గారి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యర్రంపాలెం స్కూలమేట్స్ ట్రస్ట్ సభ్యులు,బ్యాంక్ స్టాఫ్,యానిమాటర్స్,మొదలగు వారు బ్యాంక్ మేనేజర్ ని సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాదంపూడి ప్రకాష్ నారా ప్రసాద్ నరుకుల శ్రీను జడ్పీ స్కూల్ చైర్మన్ గుప్త నరుకుల వెంకటేశ్వరరావు మాస్టారు నందం పాపారావు జాజుల అవతారము తిరుపతి బాబి కాకర విష్ణు రైస్ డీలరు లావరాజు భద్ర రావు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి




కారంపూడి..జులై07..ప్రజాపాలన.. ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత8 సం"లలో గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజానీకానికి గ్యాస్ బార మైందని అలాగే నిత్యవసర వస్తువుల ధరలు పెంచి వినియోగదారులు ఏ వస్తువులు కూడా కొనలేని పరిస్తితిని మెరీడి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేవిదాలు అవలంబిస్తుందన్నారు తక్షణమే పెంచిన గ్యాస్ ,పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలను తగ్గుంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సూరే హనుమంతరావు . మండల సహాయకార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య ,కొదమగుండ్ల కార్యదర్శి వేకపోతు చిన కోటిరెడ్డి ,ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరిశ్రీనివాసరావు మిర్యాల కార్యదర్శి యం.నాగేశ్వరావు,ఇండ్ల రామయ్య,కారంపూడి పట్టణ సహాయకార్యదర్శి చౌకాల నాగేశ్వరావు,ఏ, వెంకట రెడ్డి, సుబాని,మ్మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



గోకవరం జులై 7 ప్రజా పాలన ప్రతినిధి : తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల మాజీ అధ్యక్షుడు గరభారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంజీవయ్య నగర్ మాదిగ పేట లో ఎమ్మార్పీఎస్. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 28 వ వార్షికోత్సవం మరియు మహా జననేత.అభినవ అంబేద్కర్.మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుల పెద్దలు మహిళలు తో కలిసి జెండాను ఎగరవేశారు అనంతరం ఎమ్మార్పీఎస్ మహిళ నేతలతో కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు ఈ వేడుకలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోలేటి రమ్య శ్రీ ప్రసాద్.3 వార్డు మెంబరు బొడ్డపాటి యశోద చంద్రం.మరియు ఎం ఆర్ పి ఎస్.ఎం ఎస్ పి నాయకులు.సూరిబాబు .చిరంజీవి.మోహన్. దొరబాబు. నాగరాజు. చందర్రావు. శ్రీను.నాని. బంగారి. ప్రసాద్. బాబీ రాజు. మజీద్. ఎల్లేష్. ఏసు.అనిల్ చందు. చందు.వినయ్. చిన్న. మున్నా.మరియు మహిళలు రమణ. రాణి. సునీత. భాగ్యలక్ష్మి. నాగమణి. శ్రావణి. రాణి. శ్యామల. శారా. జ్యోతి. లచ్చమ్మ. రాజులమ్మ. పాపా. సత్యవతి. లక్ష్మి. శాంతి. సుశీల. మంగమ్మ. బుల్లెమ్మ. గన్నెమ్మ. అన్నారం. వెంకాయమ్మ. మేరీ. సత్తమ్మ. ఏసమ్మ. నాగమణి. లక్ష్మి. జాహ్నవి. మిల్కీ. సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూలై 7 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణంలో ని వ్యవసాయ మార్కెట్ యార్డులో – కంచికచర్ల వ్యవ సాయ మార్కెట్ యార్డులో ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన పసుపు కొనుగోలు కేంద్రాల ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహ న్ రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి –సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్ర భుత్వం కృషి చేస్తుందని తెలిపారు ,నందిగామ పరి సర ప్రాంతాల్లో పసుపు పంటను ఎక్కువగా పండి స్తున్నారని , రైతులు పసుపును విక్రయించాలంటే గొల్లపూడి లేదా గుంటూరు మార్కెట్లకు తరలించాల్సి ఉండేదని – ఇప్పుడు ఆ ఇబ్బందులు లేకుండా నంది గామ లోనే మొట్టమొదటిసారిగా పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప సుపుకు మద్దతు ధర క్వింటాకు రూ.6850/– అం ద జేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్ర మం లో నందిగామ –కంచికచర్ల మాజీ మార్కెట్ యార్డ్ చై ర్మన్ లు ,జడ్పీటీసీలు , యార్డ్ సిబ్బంది ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభాత గంగాధర సాయిబాబా వర్ధంతివే డుకలు



వీరులపాడు జూన్ 7 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని జయంతి గ్రామంలో సాయి బాబా ఆలయ ధర్మకర్త షేక్ మీరా హుస్సేన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ పతాప గంగాధర సాయిబాబా ప్రథమ వర్ధంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం కంచికచర్ల పట్టణా నికి వచ్చి అక్కడే స్థిర నివాసం ఉండి తనతో ఏర్పడి న కొద్ది పరిచయంతో ప్రతి గురువారం జయంతి గ్రా మంలో ఉన్న సాయిబాబాను దర్శించుకునే వారిని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సా యిబాబా ఆలయ ధర్మకర్త తదితరులు పాల్గొన్నారు

## నంది అవార్డు గ్రహీత యల్.వి.కృష్ణారెడ్డి మృతి

కావలి జులై 7ప్రజా పాలన ప్రతినిధి:ావలి కాళిదాస కళారాధన సమితి వ్యవస్థాపకులు సినీ నిర్మాత లింగాల వెంకట కృష్ణారెడ్డి గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్ లో నాటకరంగ పరిషత్ లలో ఆద్యుడిగా, ప్రముఖుడిగా పేరు గాంచిన ఆయన ఆధ్వర్యంలో యన్ టి రామారావు తొలి సారిగా కావలి విచ్చేశారు.ఎంతోమంది సినీ ప్రముఖులకు సన్నిహితులు గా ఉన్న ఆయన నేటి ప్రముఖ దర్శకుడు యస్.వి కృష్ణారెడ్డి కి హీరోగా తన పగడాల పడవ సినిమా లో అవకాశం కల్పించారు. జంధ్యాల,హరనాథ్ రావు, లాంటి రచయితలు తమ తొలి రచనను కాళిదాస కళా పరిషత్ పై ప్రదర్శించేందుకు పోటీ పడేవారు.యన్ టి ఆర్ కి ఎంతో సన్నిహితంగా ఉండే యల్.వి కి ఆయనతో సినిమా నిర్మించే అవకాశం వచ్చినా కథ విషయం లో ఎన్ టి ఆర్ తో విభేదించడంతో చిత్రం ఆగిపోయింది. యన్ టి ఆర్ రాజకీయ ప్రవేశం చేశాక కావలి వచ్చిన సందర్భంగా యల్ వి క్రిష్ణా రెడ్డి ని వాకబు చేసి, పోటీ చేసె అవకాశం గూర్చి ప్రస్తావించగా, నాటి రాజకీయ నేతలు యల్.వి కి సమాచారం లేకుండా అడ్డుకున్నారు.దాదాపు నాలుగున్నర దశాబ్దాల పాటు నాటక రంగం కు ఆయన అందించిన సేవలకు గుర్తుగా రాష్ట్ర విభజన తర్వాత తొలి సారిగా ఏర్పడిన రాష్ట్రంలో ఆయనను నంది అవార్డు తో ప్రభుత్వం సత్కరించింది. నాటకరంగ సేవలో ఆస్తుల్ని కర్పూర హారతి చేసుకున్న యల్.వి. ఏడు న్నర సంవత్సరాల క్రితం తీవ్ర అనారోగ్యంతో మంచానికి పరిమితం కావడంతో, ఆయన కుమారుడు రోశిరెడ్డి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు.

## జూలై 8,9 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశం విజయవంతం చేయండి



జగ్గయ్యపేట జూలై 7న పాలన ప్రతినిధి: జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశాలు ఈ నెల 8 9 తేదీలలో జరుగుతున్న నేపథ్యంలో ఈ స మావేశం పై రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభా ను ఒక ( ప ్ర క ట న ల ో మాట్లాడుతూవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీరాష్ట్రస్థాయి ప్లీనరీన వూ వే శం మంగళగిరి,గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ మైదానంలో రంగ రంగ వైభవంగా ప్లీనరీ నిర్వహించడం జరుగుతుంది అని,ఈ పన్నెండు ఏళ్ళుగా వైఎస్సార్ పార్టీ ప్రజలలో నే ఉందని, ప్రతిపక్షంలో ప్రజల పోరాటం, అధికార ప క్షంలో అదే ప్రజల కోసం ఆరాట పడుతున్న ఏకైక ము ఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారని ఆయన సార ధ్యంలో పార్టీ బలోపేతానికి చేయాల్సిన పలు అంశా లపై చర్చించే గొప్ప వేదిక ఏర్పాటు చేయడం జరిగిం దని,రాష్ట్ర వ్యాప్తంగా ఈ గొప్ప కార్యక్రమంలో కార్య కర్తలు నాయకులు నియోజకవర్గ వారిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## డెంగ్యూ నివారణ మాసోత్సవ కార్యక్రమం



రాజుపాలెం ప్రజాపాలన : రాజుపాలెం గ్రామములో ర్యాలి నిర్వహించారు. డాక్టర్ వెంకట కృష్ణ కుమార్ మాట్లాడుతూ కాలానుగుణముగా వచ్చే వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలం ప్రారంభవుతున్న తరుణంలో దోమలు ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ,చికెన్ గునీయా, మెదడవాపు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది. గ్రామాల్లో ప్రతి ఒక్కరు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ గారు తెలియచేసిన్నారు.పర్యవేక్షకులు జీవనరావు మాట్లాడుతూ ఇళ్లలో ఉన్న తడి పొడి చెత్త చెదరాలు,ప్లాస్టిక్ వస్తువులు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఊరికి దూరముగా వేయవలెను అని తెలియచేసిన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలి,లోతట్టు ప్రాంతంలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి, దోమలు కొట్టకుండా దోమ తెరలు వాడాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెల్త్ విజిటర్ ఉదయాలక్ష్మి, ఎమ్ ఎల్.ఎచ్.పి.లు ప్రియదర్శిని,పావని,మహిళ ఆరోగ్య కార్యకర్తలు భాను,సునీత,విజయ లక్ష్మి, లక్ష్మీ తిరుపతమ్మ,శారద, సుబ్బారెడ్డి, పాల్గున్నారు.

## జగనన్న విద్యకానుక పంపిణీ చైర్మన్ శ్రీనివాస్



గోకవరం జులై 7 ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో గురువారము నాడు పాఠశాల ప్రాదానోపాధ్యాలు మడి చిమ్మరాజు దొర జడ్పీ స్కూల్ చైర్మన్ కణితి శ్రీనివాస్ అధ్యక్షత నా జగనన్న విద్యకానుక కిట్లు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో గోకవరం మండలం జడ్పీటీసీ సభ్యులు శ్రీ దాసరి శ్రీరంగ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు విద్య కానుకను అందజేశారు, ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థుల అభివృద్ధి కి అధిక నిధులు తమ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు. జడ్పిటిసి దాసరి శ్రీరంగా రమేష్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ (మైనారిటీ) ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్ మాట్లాడుతూ తల్లితండ్రులకు ఆర్థిక భారం లేకుండా జగనన్న విద్యకానుక కిట్స్, సహా విద్యకానుక, విద్యాదీవేన,అమ్మఒడి లాంటి విన్నూత కార్యక్రమాలను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు.కర్రీ సురారెడ్డి , వైస్సార్సీపీ టౌన్ కన్వీనర్ .చింతల అనిల్, కో అప్సన్ సభ్యులు షేక్ మిరాబి ,ఎంపీటీసీ.ఉనుకురి అసిరమ్మ యేసురత్నం,వైస్సార్సీపీ నాయకులు మందపాటి సతీష్ విద్య కమిటీ వైస్ ఛైర్మన్ చంద్రపాటి వరలక్ష్మి ,విద్యకమిటి సభ్యులు.బురా నాగభూషణం మద్దాల లక్షణరావు.యనాపు దేవి.అరెసెల కుమారి మరియు పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, విద్యార్థిని పాల్గొన్నారు

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 08, జులై 2022

## ఉద్యోగులందు సద్యోగులు వేరయా!

ఒకడీఈఓ నిర్లక్ష్య ధోరణి గురించి చెప్తాను. ఈ మధ్య మా నియోజకవర్గంలోని ఒక యువ బృందం ఎంతో ఉత్సాహంతో ఒక ప్రాజెక్టును నా దగ్గరికి తీసుకొని వచ్చారు. సాఫ్ట్‌వేర్ నిపుణులైన వారు దాదాపు ఆరు నెలలు కష్టపడి ఒక ఆన్?లైన్ టీచింగ్ సాఫ్ట్‌వేర్ యాప్ తయారు చేశారు. వారు తయారు చేసిన ఈ యాప్, ఆన్లైన్ టీచింగ్ సాఫ్ట్‌వేర్ సులభతరంగా ఉన్నవో లేవో తెలుసుకోవాలన్నది వారి కోరిక. ఈ పరీక్షకు గాను ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల దగ్గర అవసరమయ్యే సాంకేతికత అంతటినీ తామే భరిస్తామనీ, కేవలం ఆ యాప్ యోగ్యత తమకు తెలిస్తే చాలని విజ్ఞప్తి చేశారు. ఇదంతా ఆ బృందంలోని ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన అబ్బాయి నాకు వివరించాడు. ఉద్యోగం వదిలి పెట్టి, ఉన్న రెండెకరాల్లో కొంత అమ్మి, ఈ సాఫ్ట్?వేర్ తయారు చేసాడు. నేను మా బోనగిరి పార్లమెంట్ పరిధిలోని ఒక డీఈఓ గారికి 'ఏమైనా సహాయం చేయగలరా' అని ఫోన్ చేశా. ఆయన రెండు మూడు రోజులు ఫోన్ ఎత్తలేదు. తదుపరి నేను స్థానిక కలెక్టరుకు ఇదే విషయం చెప్తే, వారు వెంటనే సదరు డీఈఓకు చెప్పారు. అప్పుడు ఫోన్ చేస్తే ఎత్తారు. "మీ ఫోన్ నెంబరు నా దగ్గర లేదండి" అని చెప్పి, ఆ పిల్లవాడిని పంపమన్నారు. అప్పటికే ఆ యువకుడు ఆ డీఈఓ దగ్గరికి కనీసం ఐదారుసార్లు వెళ్ళాడట. ఆ అబ్బాయి చెప్పిన విషయం, "సార్ నేను ఒకరోజు ఉదయం 11గంటలకు వెళ్లాను, డీఈఓ రూములోనే ఉన్నారు, ఫోన్ చూసుకుంటూ కూర్చున్నారు, మధ్యాహ్నం 3-4 గంటల సమయంలో కేవలం 2 నిముషాలు టైం నాకు ఇచ్చారు. అప్పటివరకు లాప్?టాప్ పట్టుకొని 6 గంటలు రూమ్ బయటనే కూర్చున్నాను" అని వాపోయాడు. అప్పటికీ స్పందన సరిగ్గా లేకపోయేసరికి ఎడ్యుకేషన్ కమిషనర్‌కు చెబితే, వారి స్పందనా అంతంతమాత్రమే.ఒక కలెక్టరు చిత్తశుద్ధి గురించి చెప్తాను. మా మిత్రులకు ఒక విచిత్రమైన భూమి సమస్య ఉంది. ఆ ఊరిలో పాత సర్వే నంబర్లు మారి కొత్త సర్వే నంబర్లు వచ్చాయి. ఆ పాత సర్వే నెంబరుకు, ఈ కొత్త సర్వే నెంబరుకు మధ్య లింక్ మిస్ అయింది. అదేవిధంగా ఆ ఉరి భూమి గుర్తింపు పట్టా(నక్ష) మొత్తం మిస్ అయింది. నాకు ఉద్యమకాలం నుంచి పరిచయం ఉన్న ఒక కలెక్టరుకు ఈ సమస్య తెలియచేశాను. మా మిత్రులను అక్కడికి పంపించాను. వారు మూణ్ణాలుగు నెలలు కష్టపడి, సీసీఎల్ఏ నుంచి, ఇతర డిపార్టుమెంట్ల నుంచి మ్యాపులు తెప్పించి, క్రోడీకరించి, ఆ ఉరికి సరైన నక్ష తయారు చేపించి, ఆ ఉరి సమస్య తీర్చారు. వారు ఒక్కటే మాటన్నారు "ఒక ఉరికి రెవిన్యూ నక్ష లేదంటే అది మా మొత్తం డిపార్టుమెంటు సమర్థతకే చెడ్డ పేరు తెస్తుంది. అది మీ మిత్రుల సమస్య కాదు, ప్రభుత్వ సమస్య". ఇలా చెప్పటమే కాదు, చేసి చూపించారు. ఒక్క రూపాయి ఖర్చు లేదు.ఒక సెక్రటరీ 'సార్డోనిక్ ఫేస్' గురించి చెప్తాను. ప్రజలతో బాగా సంబంధం ఉండే ఒక డిపార్టుమెంటు సెక్రటరీకి నేను ఒక సమస్య మీద ఫోన్ చేశాను. వారు మాట్లాడే తీరు "ఎస్ చెప్పు ఓకే" ఇలా ఉంది. మాట తీరులో మర్యాద లేదు, ఒక ఉన్నత అధికారి భాషలో ఉండాల్సిన రిఫైన్మెంటు లేదు. సమస్య మీద స్పందన తర్వాత గానీ, ఏదో నాతో మాట్లాడితేనే వారి ఆస్తి అంతా నాకు రాసి ఇస్తున్నట్లు ఉంది వ్యవహారం. ఇక ఈ విషయాన్ని ఆ విభాగ మంత్రికి చెపుకున్నాను. ఆయన "అన్న అనుభవించక తప్పదు. సార్ దగ్గర అతి వినయం చూపెడతాడు. తాను చాల స్ట్రిక్ట్ అన్న బిల్డప్ ఇస్తాడు. బయట అందరికీ చుక్కలు చూపెడతాడు" అని వారి బాధ వారు చెప్పుకున్నారు. మా మెడికల్ భాషలో ఆ సెక్రటరీ ముఖాన్ని 'సార్డోనిక్ ఫేస్' అంటారు. ఒక రిజిస్ట్రార్ ఉద్యోగ దక్షత గురించి చెప్తాను. ఒక ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సందర్భంగా హైదరాబాదులోని ఒక రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లాను. ఆఫీసు దగ్గర అన్నీ ఇరుకైన వీధులు, కారు కూడా వెళ్లలేదు. చిన్నప్పుడు మోరీలు, నీటి గుంటల మీద నుంచి దూకినట్లు దూకి పోవాలి. ఆఫీసు మొదటి అంతస్తులో ఉంది. ఇరుకైన మెట్లు, చుట్టూ దుర్గంధం, ఎవరైనా బాత్రూంకి వెళ్తే మూత్రకోశ ఇన్ఫెక్షన్ ఖాయం. లోపల గుడ్డి లైట్స్, ఫిష్ మార్కెట్లో ఉన్నట్లు ఒకళ్ళను ఆనుకొని ఒకళ్ళు నిలబడాలి. పైగా కరోనా భయం! మొత్తానికి పని ముగించుకొని, ఆ రిజిస్ట్రారుతో మాట ముచ్చట పెట్టాను: "ఎంతో ఆదాయం వచ్చే ఆఫీసు కదా ఒక విశాలమైన ప్లేసు, మంచి కుర్చీలు, ఒక ఏసీ రూమ్, ఒక క్యాఫీటేరియా ఉండేటట్లు ప్లాన్ చేయొచ్చుగా? అలా చేస్తే అటు కొందరికి ఉపాధి కల్పించినవారమవుతాం, ఇటు వచ్చిన కస్టమర్లకు మంచి వాతావరణం కల్పించనవారమూ అవుతాం" అని సలహా ఇచ్చాను. తర్వాత ఎప్పుడో ఒకసారి రిజిస్ట్రేషన్ కోసం వెళ్ళేసరికి అక్కడ పరిస్థితి అంతా మారిపోయింది. ఆ రిజిస్ట్రారే చొరవ తీసుకొని, కొంత దూరమైనా ఒక విశాలమైన ప్రదేశమూ, డాక్యుమెంట్ రైటర్స్‌కు ఏసీ గదులు, వెయిటింగ్ హాల్స్, స్నాక్స్, కాఫీ బార్... అన్నీ ఏర్పాటు చేసాడు. విశాలమైన పార్కింగ్ స్థలం కూడా ఉంది.ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ (రిటైర్డ్) బాధ్యతారాహిత్యం గురించి చెప్తాను. ఒక ప్రత్యేకమైన సమస్య వల్ల ఆయన్ను కలవాల్సి వచ్చింది. మాస్టర్ ప్లాన్‌లో అదివరకే హుడా అధికారికంగా ఇచ్చిన లేఔట్‌లో బిల్డింగు మీద నుంచి అనాలోచితంగా ఒక రోడ్ గీశారు. గీసినవాడు, గీయించినవాడు కచ్చితంగా బుద్ధిమాంద్యం ఉన్నవాళ్ళే అయివుంటారు. ఆ లేఔట్‌లో అప్పటికే 60 అడుగుల రోడ్లు ఉన్నాయి. ఒకవైపు జాతీయ రహదారి, ఇంకోవైపు రాష్ట్ర రహదారి, మధ్యలో ఈ లేఔట్ కేవలం 30 ఎకరాలు. అందులో ఒక రోడ్డు గీసి, దాన్ని తీసుకెళ్ళి చెరువులో ఎండ్ చేసారు. ఆ సంగతి ముఖ్యమంత్రికి తెలియచేస్తే గూగుల్లో చూసి, "పిచ్చోళ్ళు అట్లా ఎట్లా గీసారు" అని చెప్పి, ప్రిన్సిపాల్ సెక్రటరీని స్వయానా వెళ్ళి చూసి రిపోర్టు ఇవ్వమన్నారు. వారు వచ్చి, చూసి, "ప్రభుత్వం ఎక్కడైనా గీయవచ్చు, వేయవచ్చు, అడగటానికి ప్రజలకు హక్కులేదు. మా ఇష్టం! రిజిస్ట్రేషన్ వేల్యూ కట్టిస్తాం కదా" అన్నారు. ఈ మాటలు ఆయన బాధ్యతారాహిత్యాన్ని పట్టి చూపించాయి.ఈ ఉదంతాలన్నింటినీ చూస్తే వేమన పద్యంలా "చూడ చూడ ఉద్యోగులంతా ఒక్క తీరు ఉందురు, మాట్లాడగా మాట్లాడగా వారి ప్రవర్తన వేరు" అని అర్థమవుతుంది. ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్య వారధి ప్రభుత్వ ఉద్యోగులు. పథకాలు ఎన్ని పెట్టినా, పైసలు ఎన్ని ఖర్చు చేసినా, పరిపాలనా సౌలభ్యం ముఖ్యం. అందులోనూ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన అతి ముఖ్యం. దీనికి ఖర్చేం కాదు. అందరికీ ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసే అవకాశం లేదు. గతంలో రాజులు మఫ్టీలో ప్రభుత్వ అధికారుల పనితీరును ప్రత్యక్షంగా చూసి దిద్దుబాటు చర్యలు తీసుకునేవారు. ఒక సామాన్యుడిగా అనుభవించినప్పుడే ప్రజల సమస్య, ప్రభుత్వ ఆఫీసుల పనితీరు తెలుస్తోంది గనక, అలాంటి ప్రక్రియ ఏదైనా నెలకొల్పటం అవసరం. అంతేగాక, మానవ సంబంధాలను గౌరవించే విధంగా ప్రభుత్వోద్యోగులకు శిక్షణ ఇవ్వటం కూడా ముఖ్యం. ఇందులో కొన్ని: 1) ప్రభుత్వోద్యోగులు ప్రజలు కట్టే పన్నులతో జీతభత్యాలను పొందుతున్నారు గనుక వారిరువురి మధ్య ఉన్నది యజమాని ఉద్యోగుల సంబంధం అని తెలియచేయాలి. అవసరం అయితే ఈ మాటను ప్రతి ఆఫీసులో కనపడే విధంగా రాయించాలి. 2) ప్రభుత్వోద్యోగులు ప్రజలను ఫీజు చెల్లిస్తున్న క్లయింట్స్‌లా చూడాలి. వారితో మాట్లాడే భాషలోను, వారి ముందు కూర్చునే తీరులోను గౌరవం చూపించాలి. 3) ప్రతి పనికి జవాబుదారీతనం అవసరం. ప్రతి డిపార్టుమెంట్లో ఒక మధ్యవర్తి అవసరం. 4) ప్రతి పని పూర్తికీ ఒక నిర్ణీత కాలపరిమితిని నిర్దేశించాలి. 5) ఇల్లుని చూస్తే ఇల్లాలిని చూసినట్లే అంటారు కదా. అలా, ఆఫీసును చూస్తే ఆఫీసరును చూసినట్లే అన్నట్లు ఉండాలి. 6) ప్రభుత్వోద్యోగులకు వారి ప్రవర్తన లేదా పనితనాన్ని బట్టి గ్రేడింగ్ ఇవ్వాలి. అవసరమైతే ప్రజలతో సంబంధం ఉన్న ప్రతి ఉద్యోగికి 'పర్సనాలిటీ టెస్ట్' పెట్టి పబ్లిక్ రిలేషన్స్‌లో అంత సఫలత కనిపించని వారిని వారి మైండ్‌సెట్‌కు సరిపోయే పోస్టులే ఇవ్వాలి. ప్రతి ఉద్యోగి ప్రభుత్వానికి ఒక పీఆర్ఓ లాంటివారు. ఒక చిరునవ్వు, సమయపాలన, జవాబుదారీతనం... వీటికి డబ్బేం ఖర్చుపెట్టనక్కర్లేదు. సంస్కారమే పెట్టుబడి. ఇప్పుడిది భారతదేశ బ్యూరోక్రసీలో అత్యంత అవసరం.

# తీస్తా సెతల్వాద్‌పై 'మోడీ రాజ్' వేట

దేశ చరిత్రలో బహుశా ప్రపంచ న్యాయ చరిత్రలో ఒక సుప్రీంకోర్టు తీర్పు...హక్కుల కోసం పోరాడేవారి అరెస్టుకు ఆధారం కావడం జరిగివుండదు. మన స్వాతంత్ర్య అమృతోత్సవం అందుకు సందర్భమైంది. అమానుషమైన గుజరాత్ నరమేధంలో ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది కుటుంబాలకు న్యాయం కోసం నిర్విరామ కృషి చేస్తున్న తీస్తా సెతల్వాద్‌ను అన్యాయంగా అరెస్టు చేయడానికి గుజరాత్ పోలీసులు అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునే కారణంగా చూపించారు మరి! గుజరాత్ నరమేధం ఇటీవలే 20 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలోనే సుప్రీం కోర్టు నరేంద్ర మోడీకి క్లీన్ చిట్ ఇవ్వడం లేదా గతంలో సిట్ ఇచ్చిందని నిర్ధారించడం యాదృచ్ఛికం కాదు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీర్పును స్వాగతిస్తూ ఈ మారణహోమానికి అప్పటి ముఖ్యమంత్రి మోడీపై ఆరోపణలు, అంతులేని బాధ కలిగించినా గరళ కంఠుడిలా భరించారని పొగడ్తలు కురిపించారు. అప్పట్లో మోడీ గుజరాత్ హోంశాఖ చూస్తుంటే సహాయ మంత్రిగా పనిచేసిన అమిత్‌షా ఒక బూటకపు ఎన్‌కౌంటర్ కేసులో తను మూడు మాసాలు జైలు పాలైన సంగతి గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు మోడీ దేశ ప్రధానిగా వుంటే షా దేశానికే హోంమంత్రిగా వున్నారు. సుప్రీం తీర్పు పేరిట శరవేగంగా తీస్తా సెతల్వాద్‌ను అరెస్టు చేయడంలో ఈ పరిణామం ప్రతిబింబిస్తుంది.సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిన తర్వాత కూడా ఈ మారణహోమం మరుగున పడకుండా కొనసాగించడంలో కొన్ని శక్తులు దురుద్దేశ్యంతో పని చేస్తున్నాయనీ, వారిని బోనెక్కించాల్సి వుందని ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సాక్ష్యాలు చెప్పిన కొందరు పోలీసు అధికారులనూ తమ ప్రయోజనాలు నెరవేరలేదన్న అసంతృప్తితో మాట్లాడారని కొట్టివేసింది. గుజరాత్ టెర్రరిస్టు వ్యతిరేక పోలీసులు మరుసటి రోజున తీస్తాను నిర్బంధం లోకి తీసుకున్నారు. ముందస్తు నోటీసు లేకుండా ఇంట్లోకి ప్రవేశించి సోదాలు చేశారు. దీన్ని నిరసిస్తూ మాజీ న్యాయమూర్తులతో సహా 300 మంది సీనియర్ న్యాయకోవిదులు ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి రమణకు లేఖ రాశారంటే ఇదెంత అసాధారణంగా వుందో తెలుస్తుంది. తాము చెప్పిన తీర్పు ఉద్దేశం తీస్తా సెతల్వాద్ తదితరుల అరెస్టు కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయాలని వారు కోరారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, సిపిఎం వంటి పార్టీలు, కొందరు మీడియా వ్యాఖ్యాతలు కూడా ఆమె అరెస్టును ఖండించారు. మరో వంక సోషల్ మీడియాలో పరివార్ పదాతిదళం తీస్తా పైనే గాక ఆమె తాతముత్తాతల పైన కూడా విష ప్రచారం చేస్తున్నది. కేంద్ర రాష్ట్ర సంస్థలు వేటాడుతూనే వున్నాయి.

### తీస్తా నేపథ్యం

తీస్తా ముత్తాత సి.హెచ్. సెతల్వాద్ పార్సీ కుటుంబానికి చెందిన గొప్ప న్యాయ కోవిదుడు. జలియన్‌వాలా బాగ్ మారణకాండకు కారణమైన ఒ.డయ్యర్‌పై విచారణ జరిపిన హంటర్ కమిషన్‌లో సభ్యుడు. పరివార్ పదాతిదళం దీన్ని ప్రతికూలాంశంగా చిత్రిస్తూ ఆయన బ్రిటిష్‌వారి కోసం పని చేసినట్టు చిత్రిస్తున్నది. వాస్తవానికి డయ్యర్‌ను తప్పించేందుకు ఉద్దేశించిన ఆ విచారణలో సి.హెచ్. సెతల్వాద్ భారతీయుల ఆగ్రహాన్ని, నిరసనను ప్రతిధ్వనించే ప్రశ్నలు వేసి డయ్యర్‌కు చమటలు పట్టించాడట. ఆమె తాత ఎం.సి సెతల్వాద్ ఈ దేశపు తొలి అటార్నీ జనరల్. తండ్రి అతుల్ సెతల్వాద్ ముంబాయిలో లాయర్లకు లాయర్‌గా పేరొందారు. ఎమర్జన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి. తీస్తా జర్నలిస్టుగా కొన్ని పత్రికలలో విలేకరిగా పని చేసినా భివాండి, ముంబాయి మత కలహాలను చూశాక మతతత్వానికి వ్యతిరేకంగా పని చేయాలని నిర్ణయించుకున్నారు. అలాంటి భావాలే గల జర్నలిస్టు జావేద్ ఆనంద్‌ను పెళ్లి చేసుకున్నారు. బడా పత్రికలలో కన్నా స్వతంత్ర వేదిక మంచిదన్న



అభిప్రాయంతో 1993లో 'కమ్యూనలిజం కంబాట్' పత్రిక స్థాపించారు. అలేఖ్ పద్మశ్రీ, జావేద్ అఖ్తర్, విజయ టెండూల్కర్, రాహుల్ బోస్, క్యాథలిక్ ప్రీస్ట్ కెడ్రిక్ ప్రకాశ్‌లతో కలసి 2002 ఏప్రిల్‌లో సిటిజెన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ (సిపిజె) స్థాపించారు. గుజరాత్ మారణకాండను దేశానికి, ప్రపంచానికి చెప్పి చైతన్యపరచడంలో ఈ వ్యవస్థలన్నీ అగ్రభాగాన నిలిచాయి. సబ్ రంగ్ కమ్యూనికేషన్స్ పబ్లికేషన్స్ కూడా జావేద్ ఆనంద్ ఆధ్వర్యంలో అలాగే ఏర్పడింది.

### తప్పుడు కేసులతో వేట

2002 ఫిబ్రవరిలో గోద్రా స్టేషన్‌లో హత్యలు, దానికి ప్రతీకారం పేరిట సాగిన ఊచకోత తర్వాత తీస్తా సెతల్వాద్ తీవ్ర పోరాటానికి దిగారు. నాటి హత్యాకాండలో సామూహిక విధ్వంసం, హత్యలు జరిగిన ప్రదేశాలు చరిత్రలో నల్లని గుర్తుగా మిగిలిపోయాయి. గుల్బర్గా సొసైటీ, బెస్ట్ బేకరీ, నరోదా పాటియా, సర్దార్ పూర్, ఓడ్ వంటివి కొన్ని. అన్ని చోట్లా రాక్షసత్వం రాజ్యమేలింది. వెయ్యి మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారపూర్వకంగా ప్రకటించారు గాని వాస్తవానికి అంతకంటే ఎక్కువ మందే మరణించారు. మహిళలపైనా దారుణాలు జరిగాయి. ముస్లింల వెలివేత నడిచింది. అప్పటి ప్రధాని వాజ్‌పేయి కళ్ల నీళ్లు పెట్టుకున్నారు, కవితలు రాశారు, రాజధర్మం పాటించాలని నీతులు చెప్పారు. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశీస్సులున్న పరివార్ మూకలు, పరోక్షంగా వారికి వత్తాసునిచ్చే పోలీసులు అధికార యంత్రాంగం కారణంగా ఈ ఘాతుకాలను దర్యాప్తు చేయడం, నిందితులను పట్టుకోవడం అన్న ప్రసక్తి లేకుండా పోయింది. సహాయక శిబిరాలలో వున్న బాధితుల పైనే బెదిరింపులు, వేధింపులు నడిచాయి. ఆ ఉద్రిక్త పరిస్థితి లోనే మోడీ ముందస్తు ఎన్నికలకు తొందరపడ్డారు. ఎన్నికల సంఘంపై దాడి చేశారు. ఎట్టకేలకు ఎన్నికలు పెట్టించి భయోత్పాతంలో మరోసారి అధికారం లోకి రాగలిగారు. గుజరాత్‌లో ప్రధాన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ నేతలు కూడా హిందూత్వ ఊపులో తామెక్కడ వెనకబడతామోనని వీటన్నిటిని గట్టిగా ఖండించడానికి వెనుకాడారు. ఆ సమయంలో వామపక్షాలు లౌకిక వాదులతో పాటు తమ సంస్థల ద్వారా నిరంతర కృషి చేసిన, చేస్తున్న వ్యక్తి తీస్తా. అప్పుడే వి.ఆర్.కృష్ణయ్యర్‌తో సహా ముగ్గురు మాజీ న్యాయమూర్తులు, ఇతర ప్రముఖులతో కలసి కన్సర్న్డ్ సిటిజన్స్ ట్రిబ్యునల్ పేరిట విచారణ కమిటీ ఏర్పడింది. దాదాపు మూడు వేల ఫిర్యాదులు ఇతర ఘటనలు విచారించి సమగ్రమైన రెండు సంపుటాల నివేదిక విడుదల చేసింది (ఈ కమిటీ నివేదికను ప్రజాశక్తి బుకహేచిన్ హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ఉమ్మడిగా ప్రచురించాయి. ఇప్పుడు మరిన్ని సంస్థలు కలసి ప్రచురిస్తున్నాయి.) ఆ భయంకర కాలంలో తీస్తా బాధితుల శిబిరాలను సందర్శించడం, మరీ హతాశులైన నిరాశ్రయులకు ఆశ్రయమివ్వడం, సాక్ష్యాలు చెప్పేందుకు ధైర్యం కల్పించడం చేశారు. సరిగ్గా ఆ కారణంతోనే మోడీ ప్రభుత్వం సంఘ పరివార్ ఆమెను శత్రువుగా భావించి అడుగడుగునా వేటాడాయి. బాధితులను ఒత్తిడి చేసి, భయపెట్టి సాక్ష్యాలు, వాంగ్మూలాలు తీసుకున్నారని బెస్ట్ బేకరీ కేసుకు సంబంధించిన కీలక సాక్షి జహీర్ షేక్ 2004 లోనే ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారించిన సుప్రీంకోర్టు ఆమె నిర్దోషిగా ప్రకటిస్తూ మోసానికి గాను జహీర్‌కే ఏడాది శిక్ష వేసింది. ఇందుకోసం మోడీ సన్నిహితుడైన శ్రీవాత్సవ...జహీర్‌కు పద్దెనిమిది లక్షలు చెల్లించినట్టు తెహల్కా ఆపరేషన్‌లో తేలింది. మరో 22 మంది సాక్ష్యాలు కూడా బూటకమని సిట్ నిర్ధారించినట్టు టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రత్యేక వ్యాసం రాయగా సిపిజె ఖండించింది. అది సిట్ నివేదిక కాదని, ప్రభుత్వ నివేదిక అని స్పష్టం చేసింది. ఢిల్లీ లోని పాలసీ రిసెర్చి సభ్యుడైన ప్రతాప్ భాను మెహతా కూడా టైమ్స్ వ్యాసం ఆధారంగా తీస్తాపై అలాటి అరోపణలే చేసి తర్వాత వెనక్కు తగ్గారు. బాధితుల కోసం విరాళాలు సేకరించిన తీస్తా వాటిని దారి మళ్లించినట్టు 2013లో నాటి ఘటనలపై మ్యూజియం కోసం వచ్చిన విరాళాలు దుర్వినియోగపర్చిన సిపిజెను నిషేధించాలని గుల్బర్గా సొసైటీ పేరిట ఒక ప్రకటన వెలువడింది. గుజరాత్ క్రైం పోలీసులు దానిపై దర్యాప్తు తతంగం మొదలెట్టారు. మరోవంక సబ్‌రంగ్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రియల్ ఎస్టేట్ ధరలు మండిపోతున్న కారణంగా మ్యూజియం ఆలోచన విరమించామని, దాతలకు ఆ విషయం చెప్పి ప్రత్యామ్నాయ ప్రతిపాదన ఆలోచిస్తున్నామని తెల్పింది. పూర్తి ఆడిటింగ్ చేసిన తమ ఖాతాలో నిధులు 4,60,285 రూపాయలు మాత్రమేనని కూడా వెల్లడించింది. కాని తమ లెటర్ పాడ్ దొంగిలించి ఈ ఫిర్యాదు చేశారని, వాటితో సంబంధం లేదని కొద్దిరోజుల తర్వాత సొసైటీ అధికార ప్రతినిధులు పోలీసు కమిషనర్‌కు లేఖ రాశారు. అప్పటికే కేంద్రంలో మోడీ ప్రభుత్వం రావడం, మతతత్వ వ్యతిరేక శక్తులపై వేట ఉధృతమైనాయి. అందుకే వీటన్నిటి ద్వారా ఆమెపైన సబ్‌రంగ్‌పైనా దుష్ప్రచారాన్ని కొనసాగనిచ్చారు. వారి ఖాతాలు నిలిపివేశారు. వీటిని విడుదల చేయడానికి, వారికి ముందస్తు బెయిలు ఇవ్వడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించినా సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని తాత్కాలిక ఉపశమనం కల్పించింది. వ్యాపార సంస్థ అయిన సబ్‌రంగ్ ఫోర్డ్ సంస్థ నుంచి విరాళాలు పొందడం విదేశీ విరాళాల చట్టానికి విరుద్ధమని 2017లో మరో కేసు బనాయించారు. తమతో ఆ సంస్థ చేసుకున్న అవగాహన మేరకు తీసుకున్నాం తప్ప చట్ట ఉల్లంఘన జరగలేదని సబ్‌రంగ్ సమాధానమిచ్చింది. మత సామరస్యం కోసం కృషి అన్న ఆశయాలే దేశ వ్యవహారాలలో జోక్యానికి అవకాశమిస్తున్నాయని సర్కారు వింత వాదన చేసింది. సంబంధిత అధికారులు క్రమబద్ధంగా ఆడిట్ చేస్తూనే వున్నారనీ చెప్పింది. అయినా ఏదో పేరుతో వారి కార్యాలయాలపై దాడి, 24 గంటల గాలింపులు చేయడం దేనికంటే వారు సేకరించిన సాక్ష్యాధారాలు వుంటే స్వాధీనం చేసుకోవడమే. ఈ వేధింపుల జాబితా ఇంకా చాలా పొడవైందే.

### సిట్, కోర్టులు చెప్పలేదా?

ఐక్యరాజ్యసమితితో సహా గుజరాత్ ఘటనలను ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి తీస్తా. గుజరాత్‌లో కేసు విచారణ అయితే భయపెడతారంటూ ముంబాయికి మార్పించుకోగలిగారు. 68 కేసుల్లో 120 మందికి శిక్ష పడిందంటే తీస్తా వంటి వారి కృషి ఫలితమే. అయితే ఈ కేసులలో ముందస్తు బెయిలు సులభంగా ఇవ్వడమే గాక శిక్షలు పడినవారికి కూడా వెంటనే స్వేచ్ఛ లభిస్తుండడం విచారకరం. వారు సాక్షులను ఇప్పటికీ బెదిరిస్తూ సంచరిస్తున్నారు. కోర్టులకు వెళ్లడం నిరంతరం జరుగుతూనే వుంది. ఆ క్రమంలోనే జకియా జాఫ్రీ కేసును సుప్రీం కొట్టివేస్తూ పిటిషనర్ తీస్తాకు దురుద్దేశాలు అంటకట్టింది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నేరస్తులను ఉపేక్షించిందని చెప్పడానికి ఆధారాలు లేవని సిట్ చెప్పిందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. సిట్ మోడీకి క్లీన్ చిట్ ఇచ్చిందనే వాదన పాక్షికమైంది. అలా అంటూనే సిట్ పోలీసు అధికారుల ప్రవర్తనను తీవ్రంగా తప్పు పట్టింది. మంత్రులు కంట్రోలు రూమ్‌లో వుండి నడిపించారని తెల్పింది. 2002 ఫిబ్రవరి 27న గోద్రా స్టేషన్ సందర్శించిన ముఖ్యమంత్రి దగ్గరలోనే వున్న గుల్బర్గా సొసైటీలో హత్యాకాండ బాధితులను ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించింది. చర్యకు ప్రతిచర్య అంటూ ఈ హత్యాకాండను పరోక్షంగా సమర్థించడం. మైనార్టీ జనాభా పెరిగిపోతున్నదని ఎన్నికల సభలో చెప్పడం వంటి ఉదాహరణలు ప్రస్తావించింది. తప్పుడు కథనాలతో రెచ్చగొడుతున్న మీడియాను సరిదిద్ది సత్యాలు వెల్లడించే ప్రయత్నం జరగలేదని కూడా చెప్పింది. విహెచ్‌పి నాయకులొకరు అధికారుల సమావేశంలో పాల్గొన్నట్టు విచారణ అధికారి ఎ.కె మల్హోత్రా విమర్శించారు. గుజరాత్ తగలబడుతుంటే ప్రభుత్వాధినేతలు నీరోల్లా వ్యవహరించాని సుప్రీంకోర్టు ఒక దశలో వ్యాఖ్యానించింది. మానవ హక్కుల కమిషన్ మరింత తీవ్రంగా మోడీ ప్రభుత్వాన్ని అభిశంసించింది. సిట్ మోడీని విచారించిన తీరు సరిగా లేదని గుజరాత్ హైకోర్టు వ్యాఖ్యానించింది. నిజానికి ప్రభుత్వం తీరు బాగాలేదంటూనే మోడీపై విచారణ జరపకపోవడానికి సిట్ చూపిన కారణాలు సాంకేతికమైనవే. ఒక కేసులో కోర్టుకు సహకరించేందుకు నియమితులైన అమికస్ క్యూరీ రాజా రామచంద్రన్ మోడీని విచారించాలని వాదించారు. కనుక సుప్రీం కోర్టు తీస్తా సెతల్వాద్ వంటి వారిలో దురుద్దేశాలు చూడటం తలకిందులు తర్కం, అంటే సిట్ నివేదిక అంతిమం అంటే రాజ్యాంగం ఏమయ్యేట్టు? ఇక ఆ పేరుతో ఆమెను అరెస్టు చేయడం రాజ్యం దమననీతి. అదే నూపుర్‌శర్మను అరెస్టు చేయకపోవడమేమిటని సుప్రీం నేరుగా వ్యాఖ్యానించినా ఇంతవరకూ ఎలాంటి చర్య లేదే? నాజీలపై నాటి న్యూరేన్ బర్గ్ విచారణ అటుంచి ఫాసిస్టు చర్యల కారకులపై ఇప్పటికీ పాశ్చాత్య దేశాల్లో విచారణ జరుగుతూనే వుంటుంది. యాభై ఏళ్లనాటి ఎమర్జన్సీని ఇప్పటికీ విమర్శిస్తుంటాము. ఇంకా విచిత్రంగా వందల ఏళ్లనాడు ఆలయాలు కూల్చారనే ఆరోపణలతో ఈ పాలక పక్షీయులు కేసులు పెడితే తీర్పులు వస్తుంటాయి మరి! ఇరవయ్యేళ్ల గుజరాత్ నరమేధంలో నేరస్తులను మర్చిపోవాలన్న సంకేతం సుప్రీం నుంచి ఆశించేదేనా? చెప్పుకోవలసిన అంశాలు ఇంకా చాలా వున్నా ముందు జరగాల్సింది ఆమెను విడుదల చేయడం. దోషులను శిక్షించడం. అవసరమైన వివరణతో ఆమె అరెస్టు తాము చెప్పింది కాదని స్పష్టం చేయాలి. తీర్పును సమీక్షించుకుని సవరించుకోవాలి. లేకపోతే భవిష్యత్తులో బాధితుల తరపున హక్కుల కోసం ముందుకు వచ్చేవారిపై ఇది బెదిరింపు అస్త్రంలా మారుతుంది.

## ముస్సిపల్ కమిషనర్ రవీంద్రను సన్మానించిన ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు



నరసరావుపేట.జూలై 7 .(ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రవీంద్ర ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ మాల మహానాడు నాయకులు గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలోదళిత సంఘాలు మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్, ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా నాయకులు కోటా సుబ్బు మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు జమ్మళ్లమూడి విజయ్ మాదిగ,మాలమహానాడు నాయకులు ద్వైవదానం,అడపాల వెంకట్, అనూరాధ ,నాయబ్ రసూల్ తదితరులు పాలున్నరు. అమ్మ ఓడి పదకం మీద పలు అంశాల మీద కమిషనర్ తో చర్చించడం జరిగింది .బాపనయ్య నగర్ లో ఎప్పటినుంచో నివాస ఉంటున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని మాట్లాడడం జరిగిందని తెలిపారు.

## ముస్సిపల్ చైర్ పర్సన్ మండవ వరలక్ష్మికి ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు పరామర్శ



నందిగామ జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మండవ వరలక్ష్మి కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంబారినపడి కోలుకున్న తర్వాత వారి స్వ గృహంలోశాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు కలుసుకొని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరి స్థితులను అడిగి తెలుసుకొని ఆమె త్వరలోనే సం పూర్ణ ఆరోగ్యవంతులుగా ప్రజాక్షేత్రంలోకి రావా లని మనోధైర్యం తెలియచెప్పిన రు. ఈ కార్యక్రమంలో ప ట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మరియు నా యకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ :నలుగురికీ గాయాలు



కంచికచర్ల జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి:రెండు ద్వి చక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలైన సంఘ టన కీసర బిజెటి కాలేజ్ వద్ద గురువారం చోటే చేసు కుంది సేకరించిన సమాచారం మేరకు నందిగామ వై పు నుంచి కంచికచర్ల ఒకే మార్గంలో వెళ్తుండగా కీసర బిజెటి కాలేజ్ వద్ద అదుపుతప్పి టి.ఎస్03 ఎఫ్. బి 9060 హెూండా సిటీ బైకు ఎపి 16ఈ.బి 6118 యాక్టి వా స్కూటీ ని ఢీ కొనడంతో యలమంద ల.కాశిం, గా ల.నరేంద్ర ,ఎస్.కె ఖాన్ బాషా,ఎస్.కె నిస్సాన్ మోహ ది లకు గాయాలు కావడంతో హైవే అంబులెన్స్ లో నందిగామ తరలించారు సమాచారం తెలుసుకున్న స్థానిక హైవే పెట్రోలింగ్ పోలీసులు సంఘటనా స్థలా న్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా రు.

## డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారం భించిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలుజులై7 ప్రజా పాలనప్రతినిధి:స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు డాక్టర్ వైఎ స్ఆర్ కంటి వెలుగు 3 వ దశ కార్యక్రమాన్ని గురువా రం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ రాష్ట్రంలో అంధత్వాన్ని నివారించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఉచిత కంటి వెలుగు కార్యక్ర మం మూడవ దశ నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి కళ్లద్దాలు, మందులు ఇవ్వడం జరుగుతుందని, అంతేకాక కంటి శు క్లములు , డయా బేటిక్ రేటివోపతి, నీటి కాసులకు ఉచితంగా కంటి పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందని, త ప్పక ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగిం చు కో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమా ఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, కంటి వైద్యులు, ఏఎ న్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

# 20వ వార్డులో ఎమ్మెల్యే గోపిరెడ్డికి ఘన స్వాగతం

### హారతులు ఇస్తూ గోపిరెడ్డికి స్వాగతం పలికిన వార్డు మహిళలు



నరసరావుపేట జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి.): 20వ వార్డులో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పట్టణంలో పండుగ వాతావరణం తలపించింది. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ప్రతి ఇంటి లోకి ఆహ్వానిస్తూ పూలదండలతో శాలువాలతో సత్కరించారు .మళ్లీ మీరే రావాలి అంటూ మహిళలు దీవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డు లోని ప్రజలు ఎంతో సంతోషంగా ఆహ్వానిస్తున్నారని అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని అన్నారు. .కార్యకర్తల స్వాగతం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఇంటిలో సొంత మనిషిని ఆహ్వానిస్తున్నట్లు స్వాగతం పలికారని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న నవరత్నాల సంక్షేమం ఫలితాలే కారణమని అన్నారు. ఇప్పటికే 600 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అందించామని అన్నారు నరసరావుపేటలో కేంద్ర విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు కొత్తవాచెరువులో 68 ఎకరాల్లో పార్క్ ఏర్పాటు చేసి వైయస్సార్ విగ్రహాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు ప్రతి ఎమ్మెల్యేకి 12 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నారని తెలిపారు నరసరావుపేట జిల్లాగా చేయుటం వైయస్ జగన్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు రోడ్లు వైండింగ్ త్వరలో చేపడుతున్నామని వాలంటీ వ్యవస్థ బాగా పనిచేస్తుందని కరుణ టైంలో కూడ వాలంటీర్లు చక్కగా పనిచేస్తారని అన్నారు సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందించడంలో వాలంటీ వ్యవస్థ కీలకంగా పని చేసిందని అన్నారు. అమ్మబడి వంటి పథకం పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని అన్నారు. ఉన్నత స్థాయికి ఎదగాలంటే ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని అన్నారు. విద్య ఉంటేనే సంఘంలో ప్రతి మనిషికి గౌరవం ఉంటుందని అన్నారు.

నియోజకవర్గంలో కోటప్పకొండను ఎంతో అభివృద్ధి చేశామని త్వరలో రూప్ వే కూడా ప్రారంభిస్తామని తెలిపారు .పట్టణంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని అందువల్లనే ధైర్యంగా ప్రతి ఇంటికి వెళుతున్నామని అన్నారు. ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని రానున్న ఎన్నికలలో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రజలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు వైసిపి నాయకులు , కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# పల్నాడు బ్రహ్మనాయుడుచే పూజలు అందుకున్న మహిమాన్విత కారంపూడి వీర్ల అంకాలమ్మ అమ్మవారు

**అమ్మవారి విగ్రహం కంటి కింద పసుపు ముద్ద ఉంచితే నేటికి అది నీటి బిందువులతో తడిచి పోతుంది ఎందుకు?**
**అమ్మవారి విగ్రహం.అమ్మవారి విగ్రహంగాంధారమడుగు(నాగులేరు వైపు ఎప్పుడు చూస్తూ ఉన్నట్లు తల ఒక వైపుకు వంగి ఉంటుంది ఆ కారణాలు?**



కారంపూడి...జులై07...ప్రజాపాలన... ప్రతినిధి :కారంపూడి వీరుల యుద్ధం తొలి ఏకాదశి 1181 వ సంవత్సరం జరిగే సమయంలో వీర్ల అంకాలమ్మ తల్లి వంశీకుడు బ్రహ్మనాయుడు సన్నిహితుడు కొమ్మరాజు తన శిరస్సున అంకాలమ్మ పీఠం ఎత్తుకునిపూజ నిర్వహించుటకు ప్రస్తుతం సూరేశ్వర ఆలయం ఉన్న ప్రాంగణంలో అంకాలమ్మ తల్లి వారికి చిన్న ఆలయం మాదిరి ఉ ండే ప్రదేశం కు బయలు దేరాడు,ఆలయ సమీపంకు రాగానే కొమ్మరాజు శిరస్సు న ఉన్న పీఠం (పీఠిక నుండి) ఏడుపు వినిపించగా పీఠం దింపిన కొమ్మరాజుకు,పక్కనే ఉన్న బ్రహ్మనాయుడు కి అమ్మవారు విగ్రహ రూపంలో ప్రత్యక్షమై పల్నాటి యుద్ధంలో తన వంశీకుడు కొమ్మరాజుకు అపాయం సంభవించి మరణించవచ్చని రోదిస్తుండగా, బ్రహ్నానాయుడు మాకు యుద్ధంలో అపాయం జరిగినా,మరణించినా వీరుల వారసులు వీ వంశీకులు,వీరులు నిన్ను పూజిస్తారని నీ కీర్తి శాశ్వతంగా ఉ ంటూ,ప్రజలకు కాపాడే గ్రామ దేవతగా వెలుస్తావని తెలిపారట.యుద్ధానికి వెళ్లే మందు బ్రహ్మనాయుడు 100 మొక్కులు చెల్లించుకోగా,101 క మొక్కు గా కొమ్మరాజు అమ్మవారికి పొటేలు సమర్పించారట.పల్నాడు యుద్ధం లో కొమ్మరాజు మరణించటంతో నాగులేరు పక్కన ఉన్న రణభూమి వైపు తల వాలుస్తూ చూస్తూ కన్నీరు మున్నీరు గా అంకాలమ్మ వారు విలపించారట,నేటికి అమ్మవారి కళ్ల కింద పసుపు ముద్ద ఉంచితే కండ్లనుండి నీరు వచ్చి పసుపు ముద్దలోకి ఇంకిపోతుందని చెపుతారు.పల్నాడు యుద్ధంలో తన వంశీకులు మరియు అనేక మంది వీరులు మరణించటం పట్ల వీర్ల అంకాలమ్మ తల్లి భాధతో రోదిస్తూ ఉంటుందని చారిత్రక కథనం ( నేటికి అమ్మవారి మెడ ఒక వైపు ఒరిగి ఉండటం,ఆలయం లో అమ్మవారి విగ్రహం నుండి కిటికీ ద్వారా నాగులేరు వైపు చూసేలా ఏర్పాటు ఉండటం గమనించవచ్చు యుద్ధ సమయంలో ఆలయం నుండి నేరు గా రణభూమి కనిపించే దట) పల్నాటి వీరాచార ఉత్సవాల కు నేటికి వీరాచారవంతులు ప్రతి సంవత్సరం తమ పూర్వీకులు గా భావించే కొణతాలు(వీరులు యుద్ధం లో వాడిన ఆయుధాలు) ను గాంధా రి మడుగు(నాగులేరు) లో స్నానం చేయించి వీర్ల అంకాలమ్మ వారి ఆలయం వద్దకు వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఈ ఆచారం 1182 వ సంవత్సరం నుండి నిరాటంకంగా జరుగుతూనే ఉంటుంది.కారంపూడి లో వెలసిన మహిమాన్విత గ్రామ దేవతగా భక్తుల కొంగు బంగారం గా నిలుస్తూ పూజలు అందుకుంటున్న అమ్మగా వీర్ల అంకాలమ్మ వెలిసారు.ఆలయ పూజారి "వలివేటి వాసు" గారి ఆద్వర్యంలో ఆలయం మరింత అభివృద్ధి చెందింది.భక్తుల కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా వీర్ల అంకాలమ్మ తల్లి కారంపూడిలో పూజలు అందుకుంటున్నారు.ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాల ఉత్సవం నిర్వహిస్తుంటారు. వీర్ల అంకాలమ్మ తల్లిని దర్శించి భక్తితో పూజిస్తే కోరిన కోర్కెలు తీరతాయని భక్తుల విశ్వాసం, కనుక చాలా దూరప్రాంతాల నుండి వచ్చి కూడా అమ్మ ను దర్శిస్తుంటారు.

# స్పందన అర్జీల పరిష్కారంపై అధికారులకు వర్క్‌షాపు



మచిలీపట్నం కలెక్టరేట్ : 07 జులై ప్రజాపాలన :స్పందనలో వచ్చిన ప్రజా సమస్యలను అధికారులు సంతృప్తికరమైన రీతిలోపరిష్కరిస్తేనే అధికారులకు ఎంతో సంతృప్తినిస్తుందని డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు చెప్పారు. గురువారం స్థానిక స్పందన సమావేశపు హాలులో జిల్లా అధికారులకు స్పందనలో వచ్చిన అర్జీలు పరిష్కారంపై వర్క్షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ టి జిఎస్ కార్యాలయం నుంచి వచ్చిన బృందం స్పందన అర్జీలు ఏరీతిన పరిష్కరించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వివిధ శాఖల అధికారులు స్పందన అర్జీల పరిష్కరంపై అడిగిన సందేహాలు నివృత్తి చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు స్పందనలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు 13,384 వచ్చాయని వీటిలో 97 శాతం పరిష్కరం కాగా, పరిష్కరించిన వాటిలో 21 శాతం రీఓపెన్ అయ్యాయని తెలిపారు. రీ ఓపెన్ అయిన వాటిలో పురపాలకశాఖకు సంబంధించిన 33 శాతం, రెవెన్యూ 27 శాతం, పంచాయితీరాజ్ 29 శాతం రీ ఓపెన్ అయ్యాయని, రీ ఓపెన్ శాతం తగ్గింపునకు కృషి చేయాలని అన్నారు. వివిధ శాఖల అధికారులు స్పందన అర్జీలు నిర్దేశించిన గడువులోనే పరిష్కరించాలని, ప్రతిరోజుస్పందన లాగిన్ అయ్యి స్పందన పెండింగ్ చెక్ చేసుకోవాలని సూచించారు. వచ్చిన స్పందనలో అర్జీలలో మీశాఖకు సంబంధించినవి కాని వాటిని/మీపరిధిలో లేని వాటిని స్పందన టీమ్కు తిరిగి పంపే సౌలభ్యం ఉందనిఅన్నారు. అర్జీదారు తన సమస్య పరిష్కారం పట్ల సంతృప్తి చెందని ఎడల రీ ఓపెన్ ఆప్షన్ అర్జీదారునికి ఉంటుందని కాబట్టి అధికారులు అర్జీదారులకు సంతృప్తికరమైనపరిష్కరం చూపవలసి ఉంటుందని ఈ అంశాలు అధికారుల దృష్టిలో ఉంచుకోవాలనిఅన్నారు. ముడా విసి బిఎస్ రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి,గృహనిర్మాణశాఖ పిడి కె. రామచంద్రన్ తదితర అధికారులు హాజరయ్యారు.

# తెలిసిన మత్స్యకారుల ఆచూకీ

**ఆచూకీ తెలిసింది అని చెప్పడంతో ఆనందం లో వున్న కుటుబసభ్యులు ..**




మచిలీపట్నం : 07 జులై ప్రజాపాలన :గురువారం ఉదయం గాలిపు ల కోసం మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని ఆధ్వర్యం లో మచిలీపట్నం మెరైన్ పోలీసు ,కోస్ట్ గార్డ్ అధికారులు అందరూ బోట్స్ వేసుకుని బయలుదేరే సమయం లో గల్లంతయిన విశ్వనాధపల్లి చినమస్తాన్ (51సం.) రమణి చిన నాంచారయ్య(64). చెక్కా నరసింహారావు (31), మోకా వెంకటేశ్వరరావు(44) మత్స్యకారులు వాళ్ళ ఇంటికి ఫోన్ చేయడం తో అపర్మతం అయిన సిబ్బంది ఎక్కడ ఉన్నారో తెలుసుకోగా వాళ్లు జాగర్త గా అమలాపురం దగ్గర ఉన్న కొత్తపాలెం లో ఉన్నట్లు సమాచారం ఇవడం తో అధికారులు అందరూ కొత్తపాలెం చేరుకుని అక్కడ నుండి తప్పిపోయిన నలుగురిని అమలాపురం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించి తిరిగి మచిలీపట్నానికి పంపిస్తామని అధికారులు తెలిపారు. ఆచూకీ తెలిసిది అని తెలియగానే ఎప్పుడు వస్తారా అని వారి వారి కుటంబసభ్యులకు ఎదురుచూస్తున్నారు. కాగా మచిలీపట్నం మాజీ ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య నాని కి అదికరులదరికి కృతజ్ఞతలు తెలిపారు. నాని మాట్లాడుతూ గల్లంతైయారు అని ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి చెప్పగానే వెంటనే స్పందించి కోస్ట్ గార్డ్ , వారికి నవే వారికి కేంద్ర ప్రభుత్వ వేవస్తలని ఏలర్ట్ చేసి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై07: గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను హైస్కూల్లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాఠశాల వద్ద నిరసన ధర్నా చేపట్టారు. గ్రామానికి సుమారు కిలోమీటరు దూరంలో చేపల చెరువుల మధ్య ఉన్న హై స్కూల్లో ప్రాథమిక పాఠశాలను విలీనం చేయడం ద్వారా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ సి పి రెడ్డి అన్నారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం పాఠశాలల విలీనాన్ని వెంటనే రద్దు చేయాలని ఆర్ సి పి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత పార్టీ సభ్యత్వం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై07: జనసేన పార్టీ సీనియర్ నాయకులు మజ్జి శ్రీనివాసరావు కుమారుడు మజ్జి అశోక్ కుమార్ మరియు గుడివాడ ఎన్టీఆర్ కాలనీకి చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. యువకులకు గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుల మతాలకు అతీతంగా తన సొంత నిధులు వెచ్చించి ప్రజనిజానికి సహాయం చేస్తున్న పవన్ కళ్యాణ్ సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో మంది యువత పార్టీలో చేరడం శుభ పరిణామమని, రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ సత్తా చాటుతుందని బూరగడ్డ శ్రీకాంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఈటూరి గజేంద్ర, కొదమల గంగాధర్, వేమూరి త్రినాథ్, జానీ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో వ్యాస జయంతి



గోకవరం జులై 7 ప్రజాపాలన ప్రతినిధి: సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ప్రధాన కార్యదర్శి అక్షింతల రాజా ఆధ్వర్యంలో సమితి ఉపాధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ,మరియు సమితి సభ్యులు అమరా యతిరాజులు, కొత్తపల్లి ప్రసాదు, నల్లల సంతోష్, కోలా దివాకర్ పర్యవేక్షణలో అచ్యుతాపురం గ్రామంలో వ్యాస మహర్షి జయంతి వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తోట సాయిబాబా మాట్లాడుతూ వేద పండితులకు బ్రాహ్మణ వర్గానికి మాత్రమే పరిమితమైన వేదసారాన్ని మహాభారత భాగవతాది గ్రంథాల రూపంలో అన్ని వర్ణముల వారికి అందుబాటులోకి తీసుకొచ్చి అతి సామాన్యుడు సైతం తరించడానికి కావలసిన మార్గాన్ని సుగమం చేసినటువంటి మహా మహితాత్ముడు జగద్గురు వ్యాస మహర్షి వారని,సమస్త మానవాళికి వ్యాసమహర్షి చేసిన మహోపకారానికి కృతజ్ఞతగా వారి జయంతిని ప్రతి వాడవాడలా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

## యువకుడు కారు మితిమీరిన వేగం

### తృతిలో తప్పిన పెను ప్రమాదం..



నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి జూలై 07: వివరాల్లోకి వెళితే ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి వద్ద మితిమీరిన వేగంతో యువకుడు కారు నడపడంతో మచిలీపట్నం కల్లూరు ప్రధాన రహదారిలో పెను ప్రమాదమే తప్పింది. గొల్లపల్లి వద్ద రోడ్డుకు గోతులు ఉండటంతో కారు ను మితిమీరిన వేగంతో సాయి కృష్ణ తోలటంతో ఎలక్ట్రికల్ షాపు ముందు ఆగి పార్కు చేసుకున్న ఏ ఏ సి ఈ మెగా %శూ ారూ 16 యా% 2355 గల వాహనాన్ని హనుమాన్ జంక్షన్ వైపు నుంచి వేగంగా వస్తున్న హుండై %ాజూ 16 జ్% 0909 గల కారుతో వేగంగా వచ్చిన సాయి పార్క్ చేసి ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టడంతో ఆగి ఉన్న లారీ ముందు భాగమంతా నుజ్జు నుజ్జు అయ్యాయి నూజివీడు పిఎస్ లో ఫిర్యాదు చేసిన ఎలక్ట్రికల్ షాపు యజమాని .

## దుల్హన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి



మొగల్తూరు, జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి) : పేద ముస్లిం యువతుల వివాహానికి ఆర్థిక సహాయం అందించే దుల్హన్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి విమర్శించారు. స్థానిక ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాలులో గురువారం నిర్వహించిన సమావేశంలో డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దుల్హన్ పథకం అమలుపై ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ప్రగల్భాలు పలికిన వైయస్ జగన్ అధికారం చేపట్టాక ముఖ్యమంత్రిగా పలుమార్లు హామీఇచ్చి మూడేళ్ల కాలం పూర్తయ్యాక చేతులెత్తేశారని విమర్శించారు. 2019 లో మంత్రివర్గం దుల్హన్ పథకంపై ఆమోదం తెలిపి 2020 ఏప్రిల్ నుండి అమల్లోకి తెస్తామంటూ ఉత్తర్వులు ఇచ్చి ముస్లిం మహిళలకు ప్రభుత్వం మొండి చేయి చూపిందని విమర్శించారు. 2015లో దుల్హన్ పథకంలో ముస్లింలకు అందుతున్న 25 వేలను 50 వేలకు పెంచిన చంద్రబాబు నాయుడు తదుపరి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల వివాహాలకు సంబంధించిన పథకాలు అన్ని ఒకే వేదిక మీదకు తీసుకురావాలన్న ఆలోచనతో 2018లో దుల్హన్ పథకాన్ని చంద్రన్న పెళ్లికానుకలో విలీనంచేసి తెదేపా అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో సుమారు 50 వేల మందికి పైగా ముస్లింలకు సాయం అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ఆమె తెలిపారు. వైసిపి అధికారంలోకివస్తే దీన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన జగన్ అధికారం చేపట్టాక ముస్లిం జంటలనుంచి దరఖాస్తులు తీసుకుని వారికి మొండిచేయి చూపారని దుల్హన్ పథకం నిలిపివేస్తే ఈపథకంతో ముడిపడి ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల వివాహాలకు ఇస్తామన్న సాయంపై నీలి నీడలు కమ్ముకున్నాయని ఆమె అన్నారు. చంద్రన్న పెళ్లి కానుక అమల్లోకి వచ్చిన తర్వాత 2018-2019 లో 83 వేల కొత్త జంటలకు ఆర్థికసాయం అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందని అన్నారు. జగన్ పాదయాత్రలో ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పేద ముస్లిం మహిళలను మోసం చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీలో ఉన్న ముస్లిం నేతలు ఈ విషయంపై ఇప్పటికైనా ప్రభుత్వాన్ని నిలదీయాలని డాక్టర్ రాజ్యలక్ష్మి కోరారు.

## బి.జె.పి ని నివారిచటం పైనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకార్యచరణ: మంద వేణు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జులై 7::గన్నవరం నియోజకవర్గం విజయవాడ రురల్ మండలం నున్న లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఎస్సి వర్గీకరణ జరిగేవరకు విశ్రమించేది లేదని గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంద వేణుబాబు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 28 వ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ 58 వ జన్మదిన వేడుకలను నున్న గ్రామ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నున్న గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ వర్గీకరణ పై అన్ని పార్టీలు మాటతప్పి మదిగలను మోసం చేశాయని 100 రోజుల్లోనే వర్గీకరణ అన్న బి.జె.పి వర్గీకరణ చేయకపోగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై భౌతిక దాడులు చేస్తుందని రాబోయే రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో బి.జె.పి ని నివారిచటం పైనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకార్యచరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నున్న గ్రామ ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు తగరం విజయ్ కుమార్ మాదిగ ,ప్రధాన కార్యదర్శి పోరిటీగడ్డ దేవదాసు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు తగరం సుబ్బారావు మాదిగ ,గడ్డం బుల్లి మాదిగ ,కార్యకర్తలు తగరం శిఖమని మాదిగ,బండరపల్లి సురేష్ మాదిగ ,ప్రత్తిపాటి ప్రశాంత్ మాదిగ ,తగరం నాని మాదిగ ,ప్రత్తిపాటి బుచ్చి య్య మాదిగ పోరిటీగడ్డ సోమయ్య ,గడ్డం కృష్ణ ,మల్లాది రాము కలపాల చందు తగరం ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మనెంట్ అయిన ఉద్యోగులకు అభినందన



నరసాపురం, జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం యర్రంశెట్టి వారిపాలెం గ్రామ సచివాలయంలో సచివాలయ ఉద్యోగుల ప్రొబేషన్ ఖరారైన సందర్భంగా గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ అధ్యక్షతన అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగముత్యమాంబ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన ఉద్యోగులు పర్మినెంట్ అయిన సందర్భంగా వీరు మరింత బాధ్యతతో ప్రజలకు సేవలు అందించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పూల బొకేలను అందించి అభినందనలు తెలియజేశారు. కేకు కట్ చేసి ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), ఉపసర్పంచ్ తెలగంశెట్టి శ్రీదేవి వాసు, పితాని సత్యనారాయణ, గుబ్బల వెంకటేశ్వరరావు, చవాకుల నాగేశ్వరరావు, పిట్టా రామారావు, పలువురు వార్డు మెంబర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## డి ఈ ఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 07: గుడివాడ డివిజన్ ఉపాధ్యాయ సంఘాల ఫ్యాప్టో కన్వీనర్ కుంపటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన పట్టణంలోని ఏ జి కె పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. జీవో నెంబర్ 117 రద్దు, మరియు ఉపాధ్యాయ సంఘాల సమస్యల పరిష్కారానికి చేయాల్సిన పోరాటాలపై ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు చర్చించుకున్నారు. తమ న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి ఈనెల ఎనిమిదో తేదీన నిర్వహించే %ఎవశీ% కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ వర్గాలు పాల్గొంటారని, ప్రభుత్వ తీరు మారుకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు ఎమ్ వి ఎస్ ఎన్ ప్రసాద్,నీలం ప్రభాకర్, సత్యనారాయణ, దస్తగిరి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జలవనరుల శాఖ మంత్రి అంబటికి జన విజ్ఞాన వేదిక ఆహ్వానం



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు నగరంలో ఈనెల 9 , 10 తేదీల్లో జరుగుతున్న జన విజ్ఞాన వేదిక 17వ రాష్ట్రస్థాయి మహాసభలకు హాజరుకావాలని జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు జన విజ్ఞాన వేదిక సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు యం. ఏడుకొండలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంబటిమాట్లాడుతూ ఈనెల 8 9 తారీకుల్లో వైసిపి ప్లీనరీ సమావేశం ఉందన్నారు. పదో తారీకు షెడ్యూల్ అనుసరించి పరిశీలిస్తానన్నారు.

## ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ భవాని



హనుమాన్ జంక్షన్,ప్రజాపాలన ప్రతినిధి జూలై7::బాపులపాడు మండలంలోని బాపులపాడు, మల్లవల్లి,రంగన్న గూడెం గ్రామాల్లో రూరల్ డెవలప్మెంట్ డిప్యూటీ కమీషనర్ భవానీ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బాపులపాడు గ్రామంలో ఐ.డి.ఐ.సి.పి, వర్క్ మస్టర్ అటెండెన్స్ వెరిఫికేషన్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మల్లవల్లి గ్రామంలోని ఏ.పి.ఐ ఐ.సి, ల్యాండ్‌లో రోడ్లకిరువైపుల నాటిన మొక్కలను పరిశీ లించారు. బాపులపాడు గ్రామంలో రంగన్నగూడెం గ్రామంలో హార్టికల్చర్ వర్క్ వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఓ, సేవా అశోక్ కుమార్, ఎం.డి. ఓ,కొచ్చర్ల పార్థసారథి, ఇ.ఓ,పి.ఆర్.డి, కె.ప్రభాకరరావు, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వి,రమణారావు, ఇ.సి,జనార్ధన్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చందోలు పిహెచ్సి ఆరోగ్య కేంద్రానికి దాత సహకారం



చందోలు (పిట్టలవానిపాలెం - ప్రజాపాలన) : పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన మీర్జా వాజీరుద్దీన్ గారి 3వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుమారుడు మీర్జా అహ్మద్ భాష (తేనె భాష) గురువారం చందోలు పిహెచ్సి ఆరోగ్య కేంద్రానికి కంప్యూటర్, కుర్చీల ఏర్పాటుకు రూ. 50 వేలు నగదు సహకారాన్ని గురువారం వైద్య సిబ్బందికి అందజేశారు. గతంలో కూడా ఈ పీహెచ్సీ ఆరోగ్య కేంద్రానికి పార్కింగ్ సౌకర్యం నిమిత్తం షెడ్డు నిర్మాణానికి రూ. 35 వేలు నగదు సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పిహెచ్సి ఆరోగ్య కేంద్ర సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరరావు, ఆదర్శ గ్రామ కమిటీ కోశాధికారి మస్తాన్ బేగ్, సూపర్వైజర్ నరసింహారావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీధరరావు, ఫైజుద్దీన్, గ్రామపెద్దలు సాలెహా, మస్తాన్,పీహెచ్సీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ పనులు పరిశీలన



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి జూలై7::గన్నవరం కరెంట్ ఆఫీస్ వద్ద డ్రైనేజీ పునరుద్ధరణ పనులను గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య-నాగేశ్వరరావులు వార్డు సభ్యులు గుండిమెడ విజయ భాస్కర్ తో కలిసి పరిశీలించారు. ఎంతో కాలంగా తూములు పూడుకుపోయి డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో పాత తూములు తొలగించి కొత్త తూములు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ పునరుద్ధరణ చేపట్టామని గ్రామంలో ఎక్కడ డ్రైనేజీ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# డాక్టర్ గురుప్రీత్ కౌర్‌ను పరిణయమాడిన పంజాబ్ సీఎం..



చండీగఢ్,ప్రజాపాలన ప్రతినిధి: పంజాబ్ సీఎం భగవంత్మాన్ రెండో పెళ్లి చేసుకున్నారు. డాక్టర్ గురుప్రీత్ కౌర్‌ను ఆయన పరిణయమాడారు. చండీగఢ్‌లోని గురుద్వారాలో అతికొద్ది మంది సమక్షంలో ఈ వివాహం జరిగింది. పెళ్లి దుస్తుల్లో మెరిసిపోతున్న భగవంత్ ఫోటోను ఆప్ నేత రాఘవ్ చద్దా ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఇందులో బంగారు వర్ణం దుస్తులు, పసుపు రంగు టర్బన్‌ను ధరించి వెలిగిపోయారు పంజాబ్ సీఎం. భగవంత్‌మాన్ వివాహం సిక్కుల సంప్రదాయం ప్రకారం నిరాడంబరంగా జరిగింది. ఆయన తల్లి, సోదరి, అతికొద్ది మంది అతిథులు మాత్రమే హాజరయ్యారు. ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కుటుంబంతో పాటు ఇతర పార్టీ నేతలు ఈ వేడుకకు వెళ్లినవారిలో ఉన్నారు. ఈరోజు నుంచి కొత్త జీవితం ప్రారంభించబోతున్న భగవంత్ మాన్‌కు శుభాకాంక్షలు అని కేజ్రీవాల్ మీడియాకు తెలిపారు.

# అతి భారీ వర్షాలు.. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు



బెంగళూరు,ప్రజాపాలన ప్రతినిధి: నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వానలు జోరందుకున్నాయి. ఓ పక్క ముంబైలో వర్షాలు ముంచెత్తుతున్నాయి. మరోవైపు కర్ణాటకలోనూ కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాల్లో (కొడగు, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ, ఉడిపి) అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతవరణ శాఖ అంచనా వేయడంతో కోస్తా కర్ణాటకలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలకు అధికారులు పూర్తిగా మూసేశారు. రాష్ట్రంలో వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో ముగ్గురు ప్రాణాలు విడిచారు.

**సీఎం ఆదేశం**

రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై అధికారులను అ?ప్రమత్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సర్వే నిర్వహించి, ముంపు ప్రాంతాల ప్రజలను తాత్కాలిక, శాశ్వత పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల డిప్యూటీ కమీషనర్లను తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు.

# జాతీయ రహదారులపై పార్కింగ్ స్థలం లేకపోతే మూతే

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) కొత్త కార్యాచరణకు ఉపక్రమించింది. జాతీయ రహదారులను ఆనుకుని ఉండే దాబాలు, హోటళ్లకు విధిగా పార్కింగ్ స్థలాలు ఉండాలని స్పష్టం చేసింది. నిర్ణీత గడువులోగా తగినంత పార్కింగ్ ప్రదేశాలు లేని దాబాలు, హోటళ్లను తొలగించాలని కూడా నిర్ణయించింది. దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల వెంబడి రోడ్డు ప్రమాదాల తీరును ఎన్‌హెచ్‌ఏఐ విశ్లేషించింది. జాతీయ రహదారులపై ఓ పక్కకు నిలిపి ఉంచే వాహనాలను ఇతర వాహనాలు ఢీకొట్టడమే ఎక్కువ ప్రమాదాలకు కారణమని గుర్తించింది.జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న దాబాలు, హోటళ్లకు సమీపంలోనే ఎక్కువగా వాహనాలను నిలిపి ఉంచుతున్నట్టు కూడా ఎన్‌హెచ్‌ఏఐ పరిశీలనలో వెల్లడైంది. దాంతో హైవేల వెంబడి ఉన్న దాబాలు, హోటళ్లకు తగినంత పార్కింగ్ ప్రదేశాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఎన్‌హెచ్‌ఏఐ ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ మేరకు అన్ని రాష్ట్రాల్లోనూ హైవేల వెంబడి ఉన్న దాబాలు, హోటళ్లను గుర్తించి పార్కింగ్ ప్రదేశాలపై నివేదిక సమర్పించాలని కోరింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని హైవేలను ఆనుకుని ఉన్న దాబాలు, హోటళ్లపై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు చేపట్టిన సర్వే దాదాపు పూర్తి కావచ్చింది.రాష్ట్రంలో దాదాపు 40 శాతం దాబాలు, హోటళ్లకు పార్కింగ్ స్థలాలు లేవని సర్వేలో తేలినట్టు సమాచారం. ఆ దాబాలు, హోటళ్లకు త్వరలో నోటీసులు జారీ చేయనున్నారు. మూడు నెలల్లో పార్కింగ్ ప్రదేశాలు సమకూర్చుకోవాలని నిర్దేశించనున్నారు. జాతీయ రహదారిని ఆనుకుని 7.50 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలు ఉండకూడదు. అంటే రోడ్డుకు దాబా, హోటళ్లకు మధ్య కనీసం 7.50 మీటర్ల దూరం ఉండాలి. ఆ మధ్యలో పార్కింగ్ ప్రదేశాన్ని చూపించకూడదు.దాబాకు పక్కన పార్కింగ్ ప్రదేశాన్ని వేరేగా చూపించాలి. దాబాలు, హోటళ్ల వద్ద తగిన లైటింగ్ సదుపాయం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. తెల్లవారుజామున మంచు కురుస్తున్నప్పుడు కూడా వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఫాగ్ లైట్లను ఏర్పాటు చేయాలి. తప్పనిసరిగా టాయిలెట్లు, స్నానాల గదులు ఉండాలి. ప్రతి దాబా, హోటల్‌లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉండాలి. ఆ సమీపంలోని ఆస్పత్రులు, పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు, ఇతర వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. మూడు నెలల్లో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయని దాబాలు, హోటళ్లను మూసివేయిస్తారు.

## బోరు బావిలో పడ్డ బాలుడు..

### క్షేమంగా బయటకు తీసిన స్థానికులు

ద్వారకాతిరుమల,ప్రజాపాలన ప్రతినిధి: బోరు బావిలో పడ్డ ఓ బాలుడిని స్థానికులు ప్రాణాలతో కాపాడారు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం గోలగుంటకు చెందిన జస్వంత్(9) అనే బాలుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు 400 అడుగులు లోతు ఉన్న బోరు బావిలో పడిపోయాడు. అయితే బాలుడు 30 అడుగుల లోతులో రాయిపై చిక్కుకున్నాడు. జస్వంత్ కనిపించకపోవడంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల ప్రదేశాలు వెతికారు. అయినా బాలుడి ఆచూకి చిక్కలేదు. బోరుబావిలో నుంచి జస్వంత్ కేకలు వేయడంతో స్థానికులు అతనిని గుర్తించారు. వెంటనే హుటాహుటిన తాళ్ల సహాయంతో బోరు బావిలోకి దిగి బాలుడిని ప్రాణాలతో రక్షించి బయటకు తీశారు. సుమారు 5 గంటల పైనే జస్వంత్ బోరు బావిలో బిక్కుబిక్కుమంటూ గడిపాడు. ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది ప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రాణాలతో జస్వంత్ బయటపడటంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సీమ జిల్లాల పర్యటన రెండో రోజు... పీలేరు నియోజకవర్గంలో పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రేపు అధికారంలోకి రావడం ఖాయం ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఉన్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. సమావేశానికి తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.**

# రైతులకు అరటి లాభాల పంట

కర్నూలు, జూలై 7, :ఈ ఏడాది అరటి సాగు చేసిన రైతులకు లాభాల పంట పండుతోంది. కాస్త ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ నికరంగా ఆదాయం తెచ్చిపెడుతుండటంతో రైతులు అరటి సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఉత్సాహంగా పండ్ల తోటలు సాగు చేస్తున్నారు. నంద్యాల జిల్లా పరిధిలో ఈసారి సుమారు 10 వేల ఎకరాల్లో అరటి తోటలు సాగవుతున్నాయి. ముఖ్యంగా మహానంది, ప్యాపిలి, ఆళ్లగడ్డ, చాగలమర్రి, రుద్రవరం తదితర మండలాల్లోని రైతులు అధికంగా అరటి తోటల పెంపకంపై దృష్టి సారిస్తున్నారు. రెండేళ్ల నుంచి ధర అంతంత మాత్రమే ఉన్న అరటి గెలల ధరలు ఇటీవల ఒక్కసారిగా భారీగా పెరిగాయి. రెండు నెలల వరకు టన్ను రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు ధర పలికింది. ఒక్కో సమయంలో కొనుగోలు చేసేందుకు వ్యాపారులు రాక తోటలోనే వదిలేసిన సంఘటనలు ఉన్నాయి. అయితే అనూహ్యంగా జూన్ నుంచి ధరలు పెరగడం మొదలు కాగా ప్రస్తుతం ధరలు మరింత పెరిగి టన్ను రూ.20 వేల నుంచి రూ.25 వేల పైగానే ధర పలుకుతోంది.ప్రస్తుతం జీ9 రకం అరటికి మంచి గిరాకీ ఉంది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలతో పాటు కృష్ణా, ఉభయ గోదావరి తదితర ప్రాంతాల్లో అరటి దిగుబడులు లేకపోవడంతో ప్రస్తుతం రాయలసీమ అరటి గెలలకు మంచి డిమాండ్ వచ్చింది. కేరళ, తమిళనాడు, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు ఇక్కడకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. దీంతో ధర ఊహించిన దానికంటే ఎక్కువగా పలుకుతుండటంతో నిన్నటి మొన్నటి వరకూ ధరలేక నష్టపోయిన రైతులు పెరిగిన ధరను చూసి ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. నంద్యాల జిల్లాలోని వివిధ మండలాల్లో సుమారు 10 వేల ఎకరాల్లో అరటి సాగు చేస్తున్నారు. ఎకరాకు 1,200 మొక్కలు (టిష్యూ కల్చర్) చొప్పున రూ.60 వేలు ఖర్చు చేసి నాటుతున్నారు. సాగు ఖర్చులు, మందులకు అంతా కలిపి ఎకరాకు మరో రూ..40 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చు అవుతుంది. కౌలు రైతుకు అయితే మరో రూ.30 వేలు అదనంగా అవుతుంది. 1,200 మొక్కల్లో కనీసం 900 నుంచి 1,000 చెట్లు గెలలు తెగినా సరాసరి 30 నుంచి 40 టన్నుల దిగుబడి వస్తుంది. ప్రస్తుతం ఉన్న ధర ఉంటే ఖర్చులు పోను ఎకరాకు రూ.4 లక్షల వరకు ఆదాయం లభిస్తుంది. అరటి తోట సాగుకు తొలిసారి మాత్రమే ఖర్చు అధికంగా ఉంటుంది. రెండో ఏడాది ఎక్కువగా ఉండదు. కాండం నుంచి వచ్చిన ఐదారు పిలకల్లో మంచి పిలకను ఎంచుకుని మిగతావి తీసి వేస్తే సరిపోతుంది. దీంతో విత్తనం ఖర్చు సుమారు ఎకరాకు రూ.60 వేల వరకు తగ్గుతుంది. సేద్యాల ఖర్చు ఉండదు. ఎరువులు కూడా పెద్దగా అవసరముండక పోవడంతో రైతన్నలకు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుంది. ఏరియా, వాతావరణ పరిస్థితులను బట్టి ఆ ప్రాంతంలో సాగుకు అవసరమైన నాణ్యమైన టిష్యూ కల్చర్ మొక్కల నుంచి మైక్రో ఇరిగేషన్, సమగ్ర సస్యరక్షణ (ఐఎన్‌ఎం), సమగ్ర ఎరువులు, పురుగుల మందుల యాజమాన్యం (ఐపీఎం) ఫ్రూట్ కేర్ యాక్టివిటీ వరకు ఒక్కో రైతుకు గరిష్టంగా హెక్టార్‌కు రూ.40 వేల వరకు ప్రభుత్వం ఆర్థిక చేయూత ఇస్తోంది. తోట బడుల ద్వారా రైతులకు సాగులో మెలకువలపై శిక్షణ ఇస్తున్నారు. సాగుచేసే ప్రతి రైతుకు గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ సర్టిఫికేషన్ (జీఏపీ) ఇస్తారు.


## డాక్యుమెంట్స్ పోయినవి

2.4.2022న నల్లాని తులసమ్మ నల్లాని వెంకటాద్రి చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామం నుండి ఆటోలో నందిగామ వస్తుండగా ఒరిజినల్ డాక్యు వెంట్స్ పోయినవి డాక్యువెంట్స్ నెంబర్143 9/2005 ఎవరికైనా దొరికితే ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేయగలరు తగిన పారితోషికం ఇవ్వబడును

నల్లాని తులసమ్మ
9859851444


# కర్ణాటకలో అతి భారీ వర్షాలు



హైదరాబాద్, : చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాలకు ఆవర్తనాలు తోడవడంతో తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ విభాగం (ఐఎండీ) దేశంలోని పలు రాష్ట్రాలకు వర్ష సూచన చేసింది. రాగల ఐదు రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. కోస్తాంధ్రలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, కొన్నిచోట్ల భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ముఖ్యంగా ఈనెల 7, 8, 11 తేదీల్లో కోస్తాంధ్ర, తెలంగాణ, యానాంలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో 9వ తేదీన అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది.

# వైసీపీలో అంతర్గత విభేదాలు

ఒంగోలు, జూలై 7, :వైసీపీ ప్లీనరీ మరికొద్దిరోజులలో జరగనుంది. సంబరాలు చేసుకోవాల్సిన సమయం. మూడేళ్లు వైఎస్ జగన్ పాలన ముగిసిన సందర్భం. కానీ వైసీపీలో అంతర్గత విభేదాలు భగ్గుమంటున్నాయి. ఒకరితో ఒకరికి పడటం లేదు. గ్రూపులు ముదిరాయి. నేతలు రోడ్డుకెక్కుతున్నారు. అధికార పార్టీలో ఇది సర్వసాధారణమయినా బహిరంగంగా వీధికెక్కడంతో ప్రజల్లో పలుచన అవ్వడం ఖాయంగా కన్పిస్తుంది. ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ముదురుతుంది. దానిని కప్పి పుచ్చుకునేందుకు కొందరు కుట్ర కోణం అంటూ గగ్గోలు పెడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఎమ్మెల్యే సక్రమంగా ఉంటే.. ఎమ్మెల్యే సమర్థుడయితే.. అందరివాడుగా నడుచుకుంటే ఎందుకు గ్రూపులుంటాయి? కానీ ఎక్కువ మంది ఎమ్మెల్యేలు తాము ఎన్నికైన తర్వాత కష్టపడిన నేతలను వదిలేశారు. కొత్తవారిని కౌగిలించుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో పక్కన ఉన్న వారు ఇప్పు?డు ఎవరూ కనపడటం లేదు. అన్నీ కొత్త ముఖాలే. వారికే పదవులు. పనులు. దీంతో 2019 ఎన్నికల్లో కష్టపడి పార్టీ కోసం ఒళ్లూ, నోట్లూ గుల్ల చేసుకున్న వారికి మాత్రం ప్రాధాన్యత లభించడం లేదు. ఎమ్మెల్యేలు ఇంత గింజుకోవడం ఎందుకు? తాము చేసిన తప్పులు వారికి గుర్తుకురావడం లేదు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇలా ప్రముఖులే తమపై కుట్ర జరుగుతుందని ఆరోపిస్తున్నారు. సొంత పార్టీ నేతలే తమను వెన్నుపోటు పొడుస్తున్నారంటున్నారు. దాదాపు ఎమ్మెల్యేల్లో 60 శాతం మంది ఇదే రకమైన ఆరోపణలు చేస్తున్నారు. ఇతర పార్టీల నుంచి నేతలు వైసీపీలో చేరిన చోట అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ తొలి నుంచి ఉన్న నేతలను ఎమ్మెల్యేలు కాదనుకుంటున్నారంటే ఎవరి తప్పిదమన్న ప్రశ్న తలెత్తుతోంది. నిజానికి ఎమ్మెల్యేలు ద్వితీయ శ్రేణి నేతలను మాత్రమే కాదు, కార్యకర్తలను కూడా ఎవరూ పట్టించుకోవడం లేదు. పూర్తిగా పక్కన పెట్టేశారు. గతకొద్దిరోజుల నుంచి గడప గడప కు ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వారిని స్వయంగా ఆహ్వానిస్తున్నా చాలా చోట్ల అసలైన క్యాడర్ ముఖం చాటేస్తుంది. రేపు ఎన్నికల నాటికి నిజమైన వైసీపీ నేతలు, క్యాడర్ దూరం జరిగితే నష్టపోయేది వీరే. ఇప్పటికైనా కుట్రలని గొంతు చించుకుండా తమ తప్పులను ఎమ్మెల్యేలను సరిదిద్దుకుంటే మేలన్న సూచనలు విన్పిస్తున్నాయి.

# మూడేళ్ల తర్వాత కేడర్ దగ్గరకు...

విజయవాడ, జూలై 7, :వైసీపీ ప్లీనరీకి సమయం దగ్గర పడుతుంది. ఇప్పటి వరకూ పార్టీ క్యాడర్ ను వైసీపీ ఎమ్మెల్యేలు పట్టించుకోలేదు. ఎమ్మెల్యేలు అనేకంటే జగన్ కూడా క్యాడర్ ను దూరంగా పెట్టారనే చెప్పాలి. ఏ కార్యక్రమానికి వెళ్లినా వారితో పెద్దగా కలిసింది లేదు. అధికార కార్యక్రమం కావడంతో తాను చెప్పదలచుకున్న మూడు ముక్కలు చెప్పేసి, చేతులూపి తిరిగి తాడేపల్లికి చేరుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో క్యాడర్ కు జరుగుతున్న అన్యాయం జగన్ దృష్టికి వెళ్లకపోయి ఉండవచ్చు. వెళ్లి ఉండవచ్చు. చెప్పలేం. కానీ జగన్ కూడా క్యాడర్ విషయంలో మూడేళ్ల పాటు చూసీ చూడనట్లు వ్యవహరించారన్నది వాస్తవం. గత ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేసిన గ్రామస్థాయి క్యాడర్ పూర్తి స్థాయిలో అసంతృప్తిలో ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యేల వద్దకు కూడా వారు రావటం మానేశారు. అతికొద్ది మంది ఎమ్మెల్యేలు మాత్రమే క్యాడర్ తో కలివిడిగా ఉంటున్నారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన క్యాడర్ పై నిర్లక్ష్యం పార్టీకి ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురవుతాయి. బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలంటే కార్యకర్తలే ఏ పార్టీకైనా దిక్కు. వైసీపీ దానికి మినహాయింపు కాదు. జగన్ వాలంటీర్లను నమ్ముకుంటే వారు చివరి క్షణంలో పుట్టి ముంచినా పెద్దగా ఆశ్చర్యపోనవసరం లేదు. అందుకే వైసీపీ ప్లీనరీ తర్వాత క్యాడర్ ను దగ్గరకు చేర్చుకునే ప్రయత్నాలు జగన్ మొదలు పెడతారంటున్నారు. ప్లీనరీలో బహిరంగంగా ప్రకటించకపోయిప్పటికీ దాని తర్వాత పార్టీ క్యాడర్ కు 119 నియోజకవర్గాల్లో ప్రాధాన్యత దక్కేలా జగన్ చర్యలు తీసుకుంటారంటున్నారు. ఇందుకోసం ఏమేం చేయాలో చూడాలని ఇప్పటికే జగన్ పార్టీ సీనియర్ నేతలను కోరినట్లు తెలిసింది. వైసీపీ ఎన్నికల వ్యూహకర్త రుషిరాజ్ సింగ్ టీం కూడా క్యాడర్ లో ఉన్న నిరాసక్తతను నివేదిక రూపంలో వెల్లడించినట్లు సమాచారం. క్యాడర్ తో పాటు ప్రధానంగా జగన్ పార్టీకి గత ఎన్నికల్లో అండగా నిలిచిన సోషల్ మీడియా టీం కు అసంతృప్తితో ఉన్నారు. కొందరు బహిరంగంగానే ఎమ్మెల్యేలపై తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వీరి బాధ్యతలను రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి అప్పగించారు. వారిని ఈ రెండేళ్ల పాటు మరింత ప్రోత్సహించేలా జగన్ నేరుగా కొన్ని చర్యలు తీసుకుంటారని వినికిడి. ప్లీనరీ తర్వాత వారితో ప్రత్యేకంగా కూడా సమావేశమయ్యే అవకాశముంది. అయితే దాదాపు మూడేళ్ల తర్వాత పార్టీ క్యాడర్ జగన్ కు అతి చేరువగా వస్తుండటంతో వారి నుంచి అసహనం ఎదురుకాకుండా ముందుగానే కొన్ని చర్యలు ప్రారంభమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.



# విశాఖలో 'ఖుషీ'..సెంటిమెంట్ గానా శివ?



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఖుషీ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కశ్మీర్..హైదరాబాద్ లో రెండు షెడ్యూళ్ల చిత్రీకరణ పూర్తయింది. దీనిలో భాగంగా సామ్ - విజయ్ సహా ప్రధాన తారాణపై ంకీలక సన్నివేశాలు షూట్ చేసారు. కశ్మీర్ షెడ్యూల్లో జంటపై కొన్ని రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించారు.సినిమాలో ఆ సన్నివేశాలు ఆద్యంతం యువతని ఆకట్టుకునేలా? ఉంటాయని తెలుస్తోంది. శివ మార్క్ లవ్ బుల్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోన్న 'ఖుషీ' తాజాగా తదుపరి షెడ్యూల్ కి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా విశాఖలో కీలక షెడ్యూల్ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్ లో సామ్-విజయ్ పై ఓ రొమాంటిక్ విరహగీతాన్ని తెరకెక్కించనున్నట్లు తెలిసింది.విశాఖ బీచ్ అందాలు సహా పరిసర ప్రాంతాల్లో ఆ పాట చిత్రీకరణ సాగుతుందని సమాచారం. పాటలో రొమాంటిక్ సన్నివేశాల్లో నాయకా-నాయికలు రియలిస్టిక్ గానే రొమాన్స్ పండిచనున్నారని తెలుస్తుంది. సన్నివేశం పండాలంటే? రియాల్టీ తప్పని సరిలో భాగంగా శివ క్రియేటివిటీకి అనుగుణంగానే సన్నివేశాలుంటాయని తెలుస్తోంది.ఇక విశాఖలో షూటింగ్ అంటే శివ కి ఎంతో ప్రత్యేకం. ఆయన ప్రతీ సినిమాలో ఓ షెడ్యూల్ తప్పనిసరిగా విశాఖలో ప్లాన్ చేస్తుంటారు. ఆయన గత సినిమాలు 'నిన్నుకోరి'..'మజిలీ' షూటింగ్ ఎక్కువ భాగం దాదాపు విశాఖలోనే జరిగింది. ఆ రెండు సినిమాలు పెద్ద విజయం సాధించాయి. ఇప్పుడు మరోసారి అదే సెంటిమెంట్ గా 'ఖుషీ' ఓ షెడ్యూల్ని విశాఖలో చేస్తున్నారు. సినిమాలో ఈ సన్నివేశాలు..పాట హైలైట్ గా ఉంటుందని సమాచారం.ఆ రకంగా విశాఖ సెంటిమెంట్ తో పాటు.. సొంత జిల్లా ప్రాధాన్యతని శివ చాటుతున్నాడు శివ. ఆయన స్వస్థలం విశాఖ అన్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కాకముందు బీఈడీ చేసి విశాఖ స్కూల్లో పాఠాలు చెప్పిన మాష్టారు దర్శకుడిగా మారిన తర్వాత టీచర్ వృత్తికి దూరమయ్యాడు.తనలో ఆ ఫ్యాషన్ ని 'నిన్నుకోరి' చిత్రంలో ఓ సన్నివేశంలో నాని ని ట్యూషన్ మాష్టారు చూపించారు. అలా డెబ్యూమూవీతోనే టీచర్ వృత్తిపై తన ఫ్యాషన్ చాటుకున్నాడు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత విశాఖపై తన ప్రేమని ఇలా షూట్ రూపంలో చాటుతున్నాడు.

# యంగ్ హీరో 'సమ్మతమే' ఓటీటీ అలర్ట్




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన సమ్మతమే సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. చిన్న సినిమాగా రూపొందిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా సో సో అన్నట్లుగానే నడిచింది.కిరణ్ అబ్బవరం మరియు ఛాందిని చౌదరి జంటగా తెరకెక్కిన ఈ సినిమా కు పోటీగా పలు సినిమాలు రావడం వల్ల కూడా బాక్సాఫీస్ వద్ద సందడి చేయలేక పోయిందనే టాక్ ఉంది.ఈమద్య కాలంలో బాక్సాఫీస్ సందడి చేయలేక పోయినా కూడా ఓటీటీ లో విడుదల అవుతూ హడావిడి చేస్తున్నాయి. కనుక ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఒక వర్గం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఓటీటీ లో సమ్మోహనం సినిమా యొక్క స్ట్రీమింగ్ తేదీపై క్లారిటీ వచ్చింది.ఈ సినిమా ను ఆహా ఓటీటీ వారు కొనుగోలు చేసినట్లుగా తెలుస్తోంది. బాక్సాఫీస్ వద్ద పెద్దగా సందడి చేయలేక పోయినా కూడా ఖచ్చితంగా ఓటీటీ ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయడం ఖాయం అన్నట్లుగా వారు నమ్మకంతో ఉన్నట్లుగా తెలుస్తోంది.ఆహా టీమ్ ఈ సినిమా ను జూలై 15వ తారీకున స్ట్రీమింగ్ చేసేందుకు సిద్ధం అన్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. ఆహా వారు ఏరి కోరి.. చాలా విభిన్నమైన సినిమాలను మాత్రమే స్ట్రీమింగ్ చేస్తూ ఉంటారు. కనుక ఈ సినిమా తప్పకుండా మంచి టాక్ ను దక్కించుకుని ఆకట్టుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# పురుషుల ప్రపంచంలో ధీరవనిత!

దిగ్రేట్ డైరెక్టర్ మణిరత్నం తన డ్రీమ్ ప్రాజెక్ట్ గా తెరపైకి తీసుకొస్తున్న భారీ పీరియాడికల్ మూవీ 'పొన్నియిన్ సెల్వన్'. గత కొంత కాలంగా ఈ పీరియాడికల్ డ్రామాని తెరపైకి తీసుకురావాలని విశ్వప్రయత్నాలు చేసిన మణిరత్రం ఎట్టకేలకు లైకా ప్రొడక్షన్స్ ముందుకు రావడంతో ఈ భారీ ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించారు. విక్రమ్ ఆదిత్య కరికాళన్ గా కీలక పాత్రలో నటిస్తున్న ఈ మూవీని దాదాపు 500 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ మూవీని రూపొందిస్తున్నారు.అందులో పార్ట్ 1 - 1 గా సెప్టెంబర్ 30న ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా భారీ స్థాయిలో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నారు. సినిమా రిలీజ్ కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ఈ పీరియాడికల్ మూవీలోని కీలక పాత్రలని పరిచయం చేయడం మొదలు పెట్టింది. ముందుగా కీలక పాత్రలో నటిస్తున్న విక్రమ్ క్యారెక్టర్ కు సంబంధించిన లుక్ ని విడుదల చేసింది.సినిమాలో విక్రమ్ ఆదిత్య కరికాళన్ గా వైల్డ్ టైగర్ గా కనిపించబోతున్నారు. ఛోళ ఎంపైర్ కింగ్ గా విక్రమ్ కనిపించబోతున్నారు. ఆయనకు అత్యంత సన్నిహితుడిగా వందియదేవుడి పాత్రలో కార్తి కనిపించబోతున్నారు.ఈ రెండు పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ లని విడుదల చేశారు. తాజాగా ఐశ్వర్యరాయ్ పాత్రకు సంబంధించిన టుక్ ని రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అందంగా కనిపించే ఈ యువతి ప్రతీకారానికి ప్రతిరూపం అంటూ ఐష్ పాత్రని పరిచయం చేశారు.తాజాగా గురువారం త్రిష పాత్ర ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఈ మూవీలో త్రిష యువరాణి కుందవాయిగా నటిస్తోంది. పురుషుల మధ్య ధైర్య సాహసాలు గల యువతిగా త్రిష పాత్ర వుంటుందని తెలుస్తోంది.అంతే కాకుండా ఈ పాత్రతో త్రిష .. హీరో కార్తికి జోడీగా వందియదేవుడి పట్టపురాణిగా కనిపించనుంది. యువరాణి లుక్ లో కనిపిస్తున్న త్రిష లుక్ ని విడుదల చేసిన మేకర్స్ దీనికి ఆసక్తికరమైన క్యాప్షన్ ని జత చేశారు. 'పురుషుల ప్రపంచంలో ధైర్యం ఉన్న స్త్రీ.. యువరాణి కుదవాయిని పరిచయం చేస్తున్నాం' అంటూ ట్వీట్ చేశారు.




# లెజెండ్ తో పాన్ ఇండియా పోటీలో బిజినెస్ మ్యాన్!



వ్యాపార వేత్తలు హీరోలగా మారడం అనేది చాలా రేర్ గా జరుగుతుంది. సంపాదనతో నిర్మాణ సంస్థల్ని స్థాపించి నిర్మాతలుగా ఎదిగే ఆలోచనే వాళ్లలో ఎక్కువగా కనిపిస్తుంది. కానీ ఈ బిజినెస్ మ్యాన్ వాళ్లకి భిన్నం. సంపాదన కాదు..నటనపై ఆసక్తి..ఫేం కోసం ఏకంగా ముఖానికి మ్యాకప్ వేసుకుని హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.చెన్నైకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శరవణన్ అరుల్ సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. కోలీవుడ్ లోనే కాదు మలయాళం.. కన్నడ.. తెలుగు.. హిందీ భాషల్లో ఆయన నటించిన చిత్రాన్ని పాన్ ఇండియా వైడ్ గా రిలీజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. న్యూ శరవణన్ స్టూడియోస్ ప్రొడక్షన్స్ పేరుతో బ్యానర్ పై స్థాపించి 'ది లెజెండ్' నిర్మాణంతో పాటు.. అందులో ఆయనే హీరోగా నటిస్తున్నారు.ఈ చిత్రానికి జేడీ- జెయర్ అనే ఇద్దరు దర్శకులు పనిచేస్తున్నారు. హారిస్ జైరాజ్ ఈ చిత్రానికి సంగీతం అదించడం విశేషం. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ కి మంచి స్పందన వస్తుంది. ఇటీవలే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ చెన్నైలో ని జవహార్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో భారీ ఎత్తున జరిగింది. ఈ వేడుకకు భారీ ఎత్తున సెలబ్రిటీలు పాల్గొన్నారు.అందులోనూ అందమైన హీరోయిన్లు పూజా హెగ్డే.. తమన్నా.. శ్రద్ధా శ్రీనాథ్.. రాయ్ లక్ష్మి.. హన్సిక సహామరికొంత మంది భామలు ఈవెంట్ లో భాగమయ్యారు. దాదాపు 10 మంది స్టార్ హీరోయిన్లు హాజరైనట్లు తెలుస్తోంది. ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది..యంగ్ హీరో లో మెరుపు వేగం తొలి సినిమాలోనే కనిపిస్తుంది.మరి భవిష్యత్ ప్లానింగ్ ఎలా ఉందన్నది తెలియాలి. లెజెండ్ లో శరవణన్ సైంటిస్ట్ పాత్ర పోషిస్తున్నాడు. ఆయనతో పాటు ఈ చిత్రంలో నాజర్..ప్రభు.. వివేక్ ..యోగి బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జులై 28న చిత్రాన్ని పాన్ ఇండియా వైడ్ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రచారం చేసే అవకాశం ఉంది. చెన్నై..బెంగుళూరు..ముంబైలో మీడియా మీట్ లు ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది.

# లంబసింగిలో గీతా వారి షూటింగ్ ప్లాన్స్..?

ఓవైపు విలక్షణమైన కథలతో కంటెంట్ ఓరియంటెడ్ సినిమాలు నిర్మిస్తూనే.. మరోవైపు పక్కా కమర్షియల్ చిత్రాలను రూపొందిస్తున్న నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్. ఇటీవల తమ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 8 చిత్రాన్ని హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలతో లాంచ్ చేసిన విషయం తెలిసిందే.ఇందులో శివాని రాజశేఖర్ - శ్రీకాంత్ మేక మరియు రాహుల్ విజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. 'జోహార్' 'అర్జున ఫల్గుణ' లాంటి సినిమాలతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న తేజ మార్ని దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది.ఇటీవలే సెట్స్ మీదకు వెళ్లిన ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ లో నర్సీపట్నం సమీపంలోని లంబసింగి ప్రాంతంలో ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ ని చిత్ర బృందం ప్లాన్ చేస్తోందని సమాచారం.లంబసింగి అనేది వైజాగ్ పరిసరాల్లోని అందమైన ప్రాంతాల్లో ఒకటి. 'కాశ్మీర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' గా పిలుస్తుంటారు. వేసవి కాలం - చలికాలంలో అత్యంత ఎక్కువమంది వీక్షించే ప్రదేశమిది.అలాంటి బ్యూటీఫుల్ లొకేషన్స్ లో జీఏ2 టీమ్ తమ ప్రొడక్షన్ నెం.8 కోసం ఓ షెడ్యూల్ ను ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పూర్తిగా కంటెంట్ ప్రధానంగా సాగే సినిమా అని మేకర్స్ ఇది వరకే తెలిపారు.మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో రూపొందుతున్న ఈ సినిమాలో వరలక్ష్మీ శరత్ కుమార్ కీలక పాత్రలో నటిస్తోంది. మురళీ శర్మ - బెనర్జీ - పవన్ తేజ్ కొణిదెల తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు.జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీవాసు మరియు విద్య మాధురి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భాను ప్రతాప్ కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. శక్తికాంత్ కార్తీక్ సంగీతం సమకూరుస్తున్నారు.జగదీష్ చీకటి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. గాంధీ నడికుడికర్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేయనున్నారు.అయితే ఇది మలయాళంలో ఘనవిజయం సాధించిన 'నాయట్టు' చిత్రానికి రీమేక్ అనే టాక్ వినిపిస్తోంది. గతంలో గీతా ఆర్ట్స్2 బ్యానర్ పై ఈ రీమేక్ సినిమాని ప్రారభించిన సంగతి తెలిసిందే. అదే చిత్రాన్ని వేరే టీమ్ తో చేస్తున్నారని అంటున్నారు. త్వరలోనే దీనిపై క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# లోకనాయకుడు ఎక్కడ తగ్గట్లేదుగా!

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ దాదాపు నాలుగేళ్ల విరామం తరువాత ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఆయన నటించిన లేటెస్ట్ స్పై యాక్షన్ థ్రిల్లర్ విక్రమ్. లోకేష్ కనగరాజ్ అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన ఈ మూవీ దేశ వ్యాప్తంగా ఊహకందని రీతిలో రికార్డు స్థాయి విజయాన్ని సొంతం చేసుకుని రికార్డుల మోత మోగిస్తోంది.మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఫహద్ ఫాజిల్ నరేష్ కీలక పాత్రల్లో నటించారు. రాజ్ కమల్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై కమల్ నటించి ఈ మూవీని నిర్మించారు.జూన్ 3న వరల్డ్ వైడ్ గా విడుదలైన ఈ మూవీ సంచలనాలు సృష్టిస్తోంది. లోకనాయకుడు కమల్ కెరీర్ లోనే అత్యంత భారీ వసూళ్లని రాబట్టిన సినిమాగా నిలిచింది. స్టార్ హీరో సూర్య బ్లాస్టింగ్ కామియో పాత్రలో నటించిన ఈ మూవీ నిజంగా చెప్పాలంటే కమల్ కు ఆయన ఫ్యాన్స్ కు మెమరబుల్ హిట్ ని అందించింది. నాలుగేళ్ల విరామం తరువాత కమల్ చేసిన ఈ మూవీ ఆయన సత్తాని మరోసారి సినీ ప్రపంచానికి చాటింది. డే వన్ నుంచే ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రికార్డులు తిరగరాయడం మొదలు పెట్టింది.విడుదలైన రెండు వారాల్లోనే రూ. 200 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి సంచలనం సృష్టించింది. ఇప్పటికే వరల్డ్ వైడ్ 400 కోట్లకు మించి వసూల్లని రాబట్టింది. తాజాగా మరో రికార్డుని తన ఖాతాలో వేసుకుని రికార్డు సృష్టించింది.ఇదిలా వుంటే తాజాగా ఈ మూవీ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డ్ ని సెట్ చేసినట్టుగా చెబుతున్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా 300 కోట్ల గ్రాస్ ని వసూలు చేసిందని ఈ మూవీ విషయంలో ఇదొక మ్యాజిక్ ఫిగర్ అని చెబుతున్నారు.ఈ సినిమా విజయంతో కమల్ పట్టరాని ఆనందంలో వున్నారు. హిట్టయితే చాలని అనుకున్న ఆయనకు ఈ మూవీ ఊహించని స్థాయిలో కాసుల వర్షం కురిపిస్తూ బ్లాక్ బస్టర్ హిట్ ని అందించడంతో ఇప్పటికీ సెలబ్రేషన్ మోడ్ లోనే వున్నారట. ఈ మూవీ ఫలితంలో దీనికి సీక్వెల్ గా విక్రమ్ 3ని కూడా చేయబోతున్నానని అంతా కలిసి వస్తే ఇందులో తమ్ముడు సూర్యతో కలిసి నటిస్తానని కమల్ స్పష్టం చేయడం తెలిసిందే.


## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com